Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 198 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 12-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...



# నేరగాళ్లకు చుక్కలే..

## సైబర్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం!



**సైబర్ నేరాలకు పాల్పడే నిందితుల సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేసే సదుపాయాలను జిల్లా ఎస్పీలకు కల్పించాలని కేంద్ర హెూంశాఖ నిర్ణయించింది. దీంతోపాటు నేర అనుమానితుల ఖచ్చితమైన లొకేషన్లను, బ్యాంకింగ్, టెలికాం సోర్స్ ల వివరాలను దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోనుంది. దీంతోపాటు సైబర్ మోసాలు రోజురోజుకూ ఎక్కువైతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించింది. అందులో భాగంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని ఆ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అతి త్వరలోనే తెలంగాణలో ఒకరోజు ఈ అంశంపై సెమినార్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు.**

సోమవారం న్యూఢిల్లీలోని తన కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ హెూంశాఖ ఉన్నతాధికారులతో (ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్) ఆధ్వర్యంలో అమలులోకి తెచ్చిన సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెూంశాఖ అధికారులు సమన్వయ ప్లాట్ ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్ అమలు తీరు, ప్రయోజనాలను వివరించారు. వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయం కోసం 'సమన్వయ్ ప్లాట్‌ఫాం' ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సైబర్ నేర అనుమానితుల ఖచ్చితమైన లోకేషన్లతోపాటు వారు ఉపయోగించే బ్యాంకింగ్, టెలికాం వివరాలను దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు వెంటనే పంపించేందుకు 'ప్రతిబింబ్ మాడ్యూల్' ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 'సైబర్ క్రైమ్ ఇంటర్‌స్టేట్ అసిస్టెన్స్ రిక్వెస్ట్ మాడ్యూల్' ద్వారా ఒక పోలీస్ స్టేషన్

మిగతా 2లో

60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..

# లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

- ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్
- మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం
- ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం
- ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన
- సౌదీ అరేబియా పెట్టుబడులకు పన్ను మినహాయింపులు కల్పించే సవరణలు
- వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం



**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు-2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు-2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి. సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు "ఓట్ల దొంగతనం

మిగతా 2లో




2లో

## ఎయిర్ ఇండియా
# కీలక ప్రకటన..

### ఢిల్లీ-వాషింగ్టన్ విమాన సర్వీసులు రద్దు

- ఢిల్లీ-వాషింగ్టన్ డీసీ డైరెక్ట్ ఫ్లైట్ సేవలు నిలిపివేత
- 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న నిర్ణయం
- విమానాల ఆధునికీకరణ పనుల వల్లే ఈ చర్య అని వెల్లడి
- పాకిస్థాన్ గగనతలం మూసివేత కూడా మరో కారణంగా వివరణ
- ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేదా పూర్తి రీఫండ్ ఆఫర్
- ఇతర నగరాల మీదుగా వాషింగ్టన్‌కు వన్-స్టాప్ ప్రయాణ సౌకర్యం



## 18 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. ఆగస్టే 13 వరకు అవకాశం!

**హైదరాబాద్ :** తెలంగాణ సర్కార్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోంది. ముఖ్యంగా రైతులపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది ప్రభుత్వం. రైతు భరోసా, రైతు బీమా, పసల్ బీమా యోజన వంటి పథకాలు అమలు చేస్తోంది. అయితే రైతులకు పంట పెట్టుబడి సాయంలో ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో రైతు భరోసా నిధులు విడుదల చేసింది. ప్రభుత్వం రైతు బీమా పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మకమైన పథకాల్లో ఒకటైన 'రైతు బీమా'కు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు ఆగస్ట్ 13. ఈలోగా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం రైతులకు

మిగతా 2లో

- అమెరికా గడ్డపై నుంచి భారత్‌కు పాక్ ఆర్మీ చీఫ్ అణు హెచ్చరికలు
- మాతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామన్న అసిమ్ మునీర్
- పాక్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ
- ఇది పాకిస్థాన్‌కు పరిపాటేనని, బాధ్యతారహిత చర్య అని వ్యాఖ్య
- ఇలాంటి బెదిరింపులకు భయపడబోమని స్పష్టం చేసిన భారత్
- ఉగ్రవాదుల చేతికి అణ్వాయుధాలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన

## అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై
# భారత్ ఘాటు స్పందన..

### అది వారికి పరిపాటేనని కౌంటర్




**పాకిస్థాన్ :** అమెరికా గడ్డపై నుంచి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అణు ప్రగల్భాలు పలకడం పాకిస్థాన్‌కు పరిపాటి అని, మిత్ర దేశం భూభాగం నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని సోమవారం భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టంపా నగరంలో పాకిస్థానీ సంతతి ప్రజలతో జరిగిన ఒక సమావేశంలో అసిమ్ మునీర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు

మిగతా 2లో

## అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే.. కేటీఆర్ విమర్శలు



2లో

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- రియాల్టీ, ఆటో స్టాకుల మద్దతుతో రాణించిన స్టాక్ మార్కెట్లు
- 746 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 221 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ



2

## ఏపీలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల...

### ఈ బస్సుల్లో ఉచితం వర్తించదు!

- ఈ నెల 15న ప్రారంభం కానున్న ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం
- ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడి
- అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచితం వర్తించదు



2

సత్యమేవ జయతే



# ఎయిర్ ఇండియా కీలక ప్రకటన..

**న్యూఢిల్లీ :** టాటా గ్రూప్ యాజమాన్యంలోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి నేరుగా నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్వహణాపరమైన కారణాలతోనే ఈ చర్యలు చేపడుతున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.దప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 787-8 విమానాలకు రెట్రోఫిటింగ్ (ఆధునికీకరణ) పనులను గత నెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల ఏర్పడే విమానాల కొరత, అలాగే పాకిస్థాన్ గగనతలం ఇంకా మూసివేసి ఉండటంతో సుదూర ప్రయాణాలకు ఎక్కువ సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వివరించింది. ఇతర సర్వీసులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసేందుకే ఈ మార్గంలో సేవలను నిలిపివేస్తున్నామని తెలిపింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ఎయిర్ ఇండియా హామీ ఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని పేర్కొంది. అయితే, ఈ డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంస్థ తెలిపింది. తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్-స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. ఉత్తర అమెరికాలోని టొరంటో, వాంకోవర్‌తో సహా మరో ఆరు నగరాలకు నాన్‌స్టాప్ సర్వీసులు కొనసాగుతాయని ఎయిర్ ఇండియా వెల్లడించింది.

# అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే.. కేటీఆర్ విమర్శలు

కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని పిచ్చోడిలా గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డి చెంప ఛెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలన్న సంగతి పార్లమెంట్‌లో ఇవాళ నిరూపించబడిందని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేయలేదని కేటీఆర్ తెలిపారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందని వివరించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమించిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

**అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ**

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని తెలిపారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018-19 నుండి 2023-24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 50 వేల కోట్లకు పైగా పెరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనం అన్నారు.

**అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు..ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు**

బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రి అయిన మరు క్షణం నుంచే విపరీతంగా అప్పులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన సంగతిని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుందని మండిపడ్డారు.

**రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి**

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలన్నారు.

# హైదరాబాద్ జంటనగరాల్లో మళ్లీ వర్షం..

# అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు..!



హైదరాబాద్ జంట నగరాల పరిధిలో వర్షాలు దంచికొడుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం మళ్లీ జంట నగరాల పరిధిలోని పలుచోట్ల వర్షం పడుతున్నది. సికింద్రాబాద్ పరిధిలోని బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, మారేడ్‌పల్లి, చిలుకలగూడ పడుతున్నది. హయత్‌నగర్ పరిధిలో భారీ వర్షపాతం రికార్డయ్యింది. వర్షానికి హయత్‌నగర్ హైవేపై వరద నీరంతా నిలిచిపోయింది. దాంతో జాతీయ రహదారిపై నీరు నిలువడంతో నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. అలాగే, హైదరాబాద్ నగర పరిధిలోని ఎర్రగడ్డ, సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్, యూసుఫ్‌గూడ, బోరబండ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, కుత్బుల్లాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, మల్లంపేట, కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్‌తో పాటు పలు ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తున్నది.ఒక్కసారిగా హైదరాబాద్ నగరాన్ని కారు మబ్బులు కమ్మేసింది. ఒక్కసారిగా కురిసిన వానకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల వర్షం కారణంగా రోడ్లపై నీరంతా నిలిచిపోయింది. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. రాగల 24గంటల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. రాత్రి 11గంటల వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని.. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో వాహనదారులు ప్రణాళికలను మేరకు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోవాలని.. అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని.. వర్షం కురిసే సమయంలో భారీ హోర్డింగులు, చెట్ల కింద నిలబడవద్దని అధికారులు సూచిస్తున్నారు. ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వాహనాలు తక్కువ లోతైన రోడ్లలో మాత్రమే నడపాలని ట్రాఫిక్ పోలీసులు చెప్పారు.

# నేరగాళ్లకు చుక్కలే..

నుండి మరొక పోలీస్ స్టేషన్‌కు సైబర్ క్రైమ్ కేసుల్లో పరస్పర సహాయం అందించవచ్చునని వివరించారు. ఆయా నేరాలకు ఉపయోగించిన సిమ్ కార్డులను, వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను తక్షణమే బ్లాక్ చేసేలా ఎస్పీలకు సదుపాయం కల్పిస్తుందని వివరించారు. బ్యాంకింగ్ మాడ్యూల్ ద్వారా దర్యాప్తు అధికారులు బ్యాంక్ సీసీటీవీ వీడియోలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వేగంగా కోరుకుని పొందవచ్చని తెలిపారు. క్లిష్టమైన కేసుల్లో దర్యాప్తు అధికారులకు సహాయం చేయడానికి, అలాగే విచారణలకు అవసరమైన టూల్స్ ను అందుబాటులో ఉంచడానికి ప్రత్యేకంగా టెక్నో-లీగల్ సపోర్ట్ సర్వీస్ ను రూపొందించబడిందని తెలిపారు.

అత్యంత నైపుణ్యం కలిగిన పోలీసు అధికారుల కోర్ టీమ్‌ను తయారు చేయడమే సైబర్ కమాండో ప్రోగ్రాం లక్ష్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో రూపుదిద్దుకున్న కార్యక్రమమని తెలిపారు. ఇన్ఫ్రా-స్ట్రక్చర్ రక్షణకు, సైబర్ సంఘటనలకు స్పందనకెడిజిటల్ ఫోరెన్సిక్స్‌లో వీరంతా నిష్ణాతులై ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తొలి బ్యాచ్‌లో 407 మంది కమాండోలు శిక్షణ పొంది ఇప్పటికే వారు వివిధ విభాగాల్లో సేవలందిస్తున్నారని వివరించారు. ఈ సంవత్సరం చివర్లో ఇంకో బ్యాచ్ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఐ4సీ చేసిన కృషిని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఉపయోగపడటమే కేంద్రబిందువుగా ఐ4సీ సేవలు అందించాలని సూచించారు. అమిత్ షా నాయకత్వంలో సైబర్ మోసాలపట్ల స్థానిక భాషల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అందులో భాగంగా తెలంగాణ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, అతి త్వరలోనే రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. సైబర్ టెక్నాలజీపట్ల ఆసక్తి ఉన్న హోంగార్డు మొదలు ఎస్పీదాకా ఒక్కో జిల్లా నుండి 10 మంది చొప్పున 33 జిల్లాల నుండి ఎంపిక చేసి వారికి నిష్ణాతులతో సైబర్ మోసాలపై ఒక రోజంతా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆ సెమినార్ అనంతరం శిక్షణ పొందిన పోలీసులు తమ తమ జిల్లాల్లో టీచర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లుసహా సమాజాన్ని ప్రభావితం చేసే వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా సెమినార్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వారంతా గ్రామ గ్రామానికి వెళ్లి సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

# రోజూ రాత్రి పూట నిద్రకు ముందు గ్లాస్ పసుపు పాలను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!

పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. దీంతో యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. గాయం త్వరగా మానడమే కాకుండా, ఇన్‌ఫెక్షన్ అవకుండా అడ్డుకుంటుంది. ఇదే కాకుండా పసుపుతో ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అలాగే పాలను కూడా చాలా మంది రోజూ తాగుతూనే ఉంటారు. అయితే రాత్రి పూట పాలలో పసుపును కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు కలిపిన పాలనే గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. ఈ మిశ్రమం పలు వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగడం వల్ల అనేక వ్యాధులను నయం చేసుకోవడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వాపులు, నొప్పులు..** పసుపు పాలలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పాలను సేవిస్తే కణజాల స్థాయిలో వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పసుపులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడతుంది. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.



**రోగ నిరోధక శక్తికి..** పసుపు కలిపిన పాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలపై శరీరం పోరాటం చేస్తుంది. గొంతు నొప్పి, ఇతర శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు. పసుపు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులను శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. పసుపు కలిపిన పాలను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**మెదడు పనితీరుకు..** పసుపులో ఉండే కర్‌క్యుమిన్ మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెదడు కణాలు కొత్తగా ఏర్పడేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. కర్‌క్యుమిన్ యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల పసుపు పాలను తాగితే మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. ఇలా పసుపు పాలు మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..

# లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

ఆపండి", "ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

**60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు**

కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం, గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

**పన్నుల చట్టాల సవరణ బిల్లులో కీలక మార్పులు**

దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు. బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాల్లో ముగిశాయి. రియాల్టీ, ఆటో స్టాకుల మద్దతుతో సూచీలు రాణించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 746 పాయింట్ల లాభంతో 80,636కి ఎగబాకింది. నిఫ్టీ 221 పాయింట్లు పెరిగి 24,585కి చేరుకుంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 87.66గా ఉంది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, బీఈఎల్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

# ఏపీలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల...

## - ఈ బస్సుల్లో ఉచితం వర్తించదు!

**అమరావతి:** ఏపీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకానికి సమయం ఆసన్నమవుతోంది. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పేరుతో ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించబోతోంది. తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. తిరుపతి-తిరుమల మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాలకు తిరిగే అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచితం వర్తించదు. సూపర్ లగ్జరీ, ఆల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కండక్టర్లకు బాడీ వోర్న్ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..

వెలువడ్డాయి. భవిష్యత్తులో భారత్‌తో యుద్ధం జరిగి, తమ దేశ మనుగడకే ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. "మేము అణ్వస్త్ర దేశం. మేం మునిగిపోతున్నామని అనిపిస్తే, మాతో పాటు సగం ప్రపంచాన్ని తీసుకుపోతాం" అని మునీర్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యల విషయంలో అంతర్జాతీయ సమాజం తన సొంత నిర్ధారణకు రాగలదు. ఉగ్రవాద గ్రూపులతో అంటకాగే పాకిస్థాన్ సైన్యం చేతిలో అణ్వాయుధాల నియంత్రణ, భద్రత ఎంత వరకు పటిష్టంగా ఉందనే దానిపై ఉన్న సందేహాలను ఈ వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి" అని విదేశాంగ శాఖ తెలిపింది. ఇలాంటి అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భారత్ స్పష్టం చేసింది.మరోవైపు, పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక బాధ్యతారహిత దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా మద్దతు లభించినప్పుడల్లా పాకిస్థాన్ సైన్యం తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుందని, ఇది ఎప్పటినుంచో జరుగుతున్నదేనని వ్యాఖ్యానించాయి. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం లేదని, అంతా సైన్యం నియంత్రణలోనే ఉందని ఈ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయని, ఆ దేశంలోని అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే నిజమైన ప్రమాదం ఉందని ఆ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.సింధు నది జలాలపై భారత్ ఏదైనా ఆనకట్ట నిర్మిస్తే, దానిని పది క్షిపణులతో ధ్వంసం చేస్తామని కూడా మునీర్ హెచ్చరించారు. తమ వద్ద క్షిపణుల కొరత లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# 18 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. ఆగస్ట్ 13 వరకు అవకాశం!

సూచించింది. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, అలాగే గతంలో పాస్ బుక్ ఉన్నప్పటికీ ఈ స్కీమ్‌లో చేరని వారికి కూడా అవకాశం ఇస్తోంది. ఆగస్ట్ 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 76 లక్షల మందికి పైగా పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతులు ఉన్నారు. ఇదిలా ఉండగా, ఈ రైతు బీమా పథకాన్ని ఆగస్ట్ 14, 2018లో ప్రారంభమైంది. ఈ పథకం కింద నమోదు చేసుకున్న రైతు దురదృష్టవశాత్తు మరణించినట్లయితే అతని కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. ఇది సహజ మరణమైనా, ప్రమాదవశాత్తు మరణమైనా ఈ పథకం వర్తిస్తుంది. ఈ బీమా మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుంది. అయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు కొన్ని పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. రైతుల నుంచి ఎటువంటి ప్రీమియం వసూలు చేయకుండా, తెలంగాణ ప్రభుత్వం స్వయంగా ఎల్ఐసికి ప్రీమియం చెల్లిస్తుంది. మొదటి సంవత్సరంలో ఒక్కో రైతుకు రూ. 2,271.50 చొప్పున ప్రీమియం చెల్లించింది ప్రభుత్వం. అయితే ప్రతి సంవత్సరం ఈ ప్రీమియం మొత్తం పెరుగుతూ వస్తుంది. అయినా కూడా ప్రభుత్వం ఈ భారాన్ని రైతులపై మోపకుండా తానే భరిస్తోంది.

సత్యమేవ జయతే



## అప్ప జంక్షన్%-%మన్నెగూడ నేషనల్ హైవే పనులను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. అప్ప జంక్షన్%-%మన్నెగూడ నేషనల్ హైవే పనులను మరియు మొయినాబాద్ వద్ద జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే%డ%డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు పరిశీలించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...రూ.1050కోట్లతో అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నిర్మించబోయే నేషనల్ హైవే పనులకు అన్ని అడ్డంకులు తొలగాయని చెప్పారు.రోడ్డు ఇరువైపులా ఉన్న మర్రి చెట్ల విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన పర్యావరణ వేత్తలు,కేసును ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు..

అదేవిధంగా మన్నెగూడ నుంచి కొడంగల్ నియోజకవర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు రూ.1000కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు.అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ మీదుగా కొడంగల్ నియోజకవర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు మొత్తం రూ.2000 కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు.ఈ రహదారి పూర్తి స్థాయిలో పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు,ప్రాంతీయ అభివృద్ధికి ఊతమివ్వనుందని ఆయన అన్నారు.నిర్మాణంలో ఉన్న రహదారి పనులు వేగవంతంగా పూర్తిచేయడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## పరిగి%-%లక్నాపూర్ రోడ్డు విస్తరణలో కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ చేసిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి%-%లక్నాపూర్ రహదారి విస్తరణలో భాగంగా కల్వర్టుల నిర్మాణ పనులకు పరిగి ఎమ్మెల్యే%డ%డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరావు గార్ల ద్వారా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినట్లు గుర్తుచేశారు.పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నానని,ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే దాదాపు 15 నుంచి 20 గ్రామాల ప్రజలకు మేలు కలుగుతుందని,ముఖ్యంగా రోడ్డు మార్గంలోని సంక్షేమ హాస్టళ్ళు ,కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల ప్రయాణ సమస్యలు తొలగిపోతాయని చెప్పారు.ఇదే మార్గంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు మంత్రి శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు పేర్కొన్నారు..

## వికారాబాద్ జిల్లా డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ కిషన్ నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి.. వికారాబాద్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ పెద్దలు నేనావత్. కిషన్ నాయక్ గారి పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వి సత్యనారాయణ గారు, వహీద్ మియా గారు, రెడ్యానాయక్,మాజీ కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, మురళి,మోముల రాజకుమార్, నాయకులు దోమ. శ్రీధర్, కృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్,రహీం,ప్రవీణ్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు అందజేత.





సత్యమేవ జయతే/హత్నూర: ప్రతి ఒక్క విద్యార్థికి నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని ఎం.ఎల్.హెచ్.పి మనీషా సూచించారు. సోమవారం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా హత్నూర మండలం కాసాల గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు 319 మంది విద్యార్థులకు వేసినట్లు తెలిపారు.నూలి పురుగు వల్ల వ్యక్తి యొక్క అలసట, చదువు మీద శ్రద్ధ, జ్ఞాపక శక్తి, శారీరక పెరుగుదల తగ్గిపోతుందని అవగాహన చేశారు. దీంతో ఏ విధమైన ఆటలు ఆడుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నూలి పురుగు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మౌనిక, ఆశా వర్కర్లు సద్గుణ భాషమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే. టీ





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పరిగి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ %-% నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఎదుగుదలకు తోడ్పడతారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న వారు తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలి అని సూచించారు.

ప్రజలు పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. నులిపురుగులు సంక్రమించకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మాత్రలను వినియోగించాలని, అధికారులు పర్యవేక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు. వారు ఆరోగ్యంగా, చురుకుగా, విద్యలో ముందంజలో ఉండేందుకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. నేటి బాలలు రేపటి పౌరులు కాబట్టి వారి సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే గారు స్పందిస్తూ, సంబంధిత పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల గ్రౌండ్లో సీసీ రోడ్ బెడ్ వేయాలని ఉపాధ్యాయులు కోరగా,వెంటనే రూ.7 లక్షలు మంజూరు చేసి,నిర్మాణ పనులకు పూజ నిర్వహించి ప్రారంభించారు..

# జిన్నారం జంగంపేట రైతుల ఆవేదన.

- తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రైతులు, నాయకులు.
- 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతానని తహసిల్దార్ హామీ.
- సంఘీభావం తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోలన్ బాల్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్



సత్యమేవ జయతే - జిన్నారంజిన్నారం మండలంలోని జిన్నారం,జంగంపేట గ్రామ రైతులు తమ భూములపై న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జిన్నారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జంగంపేట, జిన్నారం గ్రామాల్లోని అసైన్ భూములను జిహెచ్ఎంసి, టీజీఐఐసీకి అప్పగించిన తర్వాత, సంబంధిత అధికారులు రైతులకు కేవలం 600 గజాల సర్టిఫికెట్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకుండా, భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. ధర్నా సమయంలో రైతులు తమ సమస్యలను వివరంగా వివరించి వినతిపత్రాన్ని తహసిల్దార్‌కి అందజేశారు. దీనిపై తహసిల్దార్ జిహెచ్ఎంసికి సంబంధించిన భూమి సమస్యను 15 రోజుల లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, రైతుల పక్షాన మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, కదీర్, కృష్ణ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రైతులు మల్లేష్, వెంకటేష్, విఠల్,యాదయ్య, నర్సిములు, శ్రీనివాస్, రాంచంధర్,దుర్గయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య, పోచయ్య, శ్రీనివాస్, దుర్గయ్యా, రమేష్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దుర్మార్గ చర్య.వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి.. పార్లమెంట్ వద్ద ప్రతిపక్షాలు చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేయడం దుర్మార్గం అని వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా బస్సులో ఎక్కించడం అన్యాయమని ఆయన అన్నారు.కేంద్రం లోఉన్న బీజేపీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చేస్తుందని వారు అన్నారు..

## కురుమ యువత తాలూకా ఉపాధ్యక్షులు రామకృష్ణ కురుమ కుమారుడు శ్రీధర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



సత్య మేవ జయతే. మనూర్‌మనూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన కురుమ యువత తాలూకా ఉపాధ్యక్షులు కవిళ కృష్ణ గార్ల కుమారుడు శ్రీధర్ జన్మదినం సందర్భంగా లొంక హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు,మండల పార్టీ యువత అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, బీసీ సంఘం యువత అధ్యక్షులు దత్తు కురుమ, బిజెపి నారాయణఖేడ్, కురుమ యువత జిల్లా నాయకులు అరుణ్ కురుమ, మండల అధ్యక్షులు దశరథ్ కురుమ, సిర్గాపూర్ కురుమ సంఘం మండల అధ్యక్షుడు సంతోష్ కురుమ, తదితరులు ఉన్నారు.

### మామదాన్ పల్లి. ఎర్రవల్లి. గ్రామాల మధ్యలో వున్న వాగుకి బ్రిడ్జ్ నిర్మించాలి..

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు వై.సతీష్..**







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. ప్రతినిధి ., :వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని మందానపల్లి,ఎర్రవల్లి గ్రామానికి మధ్యలో వున్నా వాగు చినుకు పడితే చాలు ఉధృతంగా రావడం వలన ఎర్రవల్లికి రాకపోకలు కొనసాగాలంటే రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై సతీష్ అన్నారు . ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఆయా గ్రామా ప్రజలు మరియు మామదానపల్లి గ్రామానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులు స్కూల్ ను%శీ%డి ఇంటికి రావాలంటే గంటల తరబడి వాగు దగ్గర వేచి ఉండాల్సి వస్తుందని సతీష్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో వున్నా ఎర్రవల్లి గ్రామానికి ఒక బ్రిడ్జ్ రోడ్డు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు చాలా రోజుల నుండి ఈ వాగు సమస్యతో ప్రతీ సంవత్సరం ఇలాగే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,కాబట్టి వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రి మరియు స్పీకర్ వున్నా జిల్లా వికారాబాద్ నియోజకవర్గం స్పీకర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కాబట్టి జిల్లా కలెక్టర్ అధికారులు స్పీకర్ స్పందించి బ్రిడ్జ్ నిర్మాణం మరియు రోడ్డు వేయాలని పనులు వెంటనే చేపట్టాలని బ్రిడ్జ్ కట్టక పోతే పొలం పనులకు వెళ్లే వారు విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్య చాలా రోజులు నుండి వుంది వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు..

## మేక పిల్లలపై కుక్కల దాడి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతి నిది...వికారాబాద్ జిల్లా దారూర్ మండలం, అంతారం గ్రామానికి చెందిన చాకలి యాదయ్య కి సంబంధించిన 12 మేక పిల్లలను నిన్న ఊరి కుక్కల దాడి. 12 మేక పిల్లలు మృతి, తమను ఆదుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయగలరని కుటుంబ సభ్యులు కోరారు.

### మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్‌పై కేసులు : సీఐ దేవయ్య




సత్యమేవ జయతే – తాండూర్ తాండూర్ : మైనర్లు బైకులు నడిపితే వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా జరిమానాలు కూడా విధిస్తామని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య తెలిపారు. సోమవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా మైనర్ బాలురు ఉంటున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అన్నారు.

మైనర్లు బైకులు నడిపితే, వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులపైనా కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. ఈ విషయంపై తాండూర్ సర్కిల్ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపడతామని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ సౌజన్య ఉన్నారు.

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్






కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 11, (సత్యమేవ జయతే):- హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది.ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు మరియు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి. రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి.మల్లేష్ లు జర్నలిస్ట్ టి.రమేష్ ను అభినదించారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..

**ప్రజావాణి కి 84 ఫిర్యాదులు..**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి , విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్బంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు



అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి , ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# 1 సం" నుంచి19 సం" లోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి..

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..**






సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

సోమవారము పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని ,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాల లో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సం . వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని, ,ఈ సమస్యల నివారణ కు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు , ఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## ఈ దద్దమ్మ ఎమ్మెల్యే వల్లే ఈ పరిస్థితి





సత్య మేవ జయతే. నాగల్ గిద్దడెలివరీ అయిన మహిళను కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు.
అనంతరం మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.
నాగల్ గిద్ద మండలం మూనా తాండలో నిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంది ఒక గర్భిణీ మహిళ ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లేందుకు దారి లేక రెండు కిలోమీటర్లు ఆమె భర్త ఆమెను భుజాలపై మోసుకుంటూ తీసుకువెళ్లాడు ఈ సంఘటన చాలా దుర్మార్గం అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు తెలిపారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూనా తండాకు బీటీ రోడ్డును సాంక్షన్ చేయించాలని టెండర్ కూడా వేయించానని తెలిపారు.
ఈ చేతకాని ప్రభుత్వం ఈ దద్దమ్మ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డును వేయించకుండా నిర్లక్ష్యం చేయడం వలన ఈ దౌర్భాగ్యం ఏర్పడిందని తెలిపారు.
కాంట్రాక్టర్లను బెదిరించి వారినీ కమిషన్ అడుగుతున్నారని వారు పనులు చేయకుండా వెళ్ళిపోతున్నారని ఈ కారణంగానే నియోజకవర్గంలోని ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని తెలిపారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుక







సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ గారి జన్మదినం సందర్భంగా లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
వారు కేక్ కట్ చేయించి శాలువాతో సమానంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విట్టల్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, కుమ్ము శేఖర్, చింటూ నరేష్, రమేష్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ గారి జన్మదిన వేడుకలు

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్
నారాయణఖేడ్: లో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో
కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, వివేకానంద స్వామి, అనిల్, పాండు, రమేష్, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు

## లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారికి నోటీస్ ఇవ్వడం తగదు - ,పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతి నిది...
సోమవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి శాసనసభ్యులు %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ గారు గత లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం సాధించడంలో వోట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ తగు సాక్షాలు మీడియా ముందు వ్యక్తపరిచారని గుర్తు చేశారు..
ఈ సందర్భంగా మహారాష్ట్ర లో ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్టు ఓటర్ లిస్ట్ లో నమోదు చేశారని, సరైన ఇంటి అడ్రస్ లేకుండా కొన్ని వేల ఓట్లు అదేవిధంగా ఒకే వ్యక్తికి చెందిన నాలుగైదు ఓట్లు చేసి ఎన్నికల్లో గెలిచారని రాహుల్ గాంధీ గారు ఆరోపించారని తెలిపారు.
ఒక పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లు డూప్లికేట్ ఓటుకు ఉన్నట్టు గుర్తించి వాటిని సాక్షాధారాలతో సహా రాహుల్ గాంధీ మీడియా ముందు పొందుపరచగా వారికి ఎలక్షన్ కమిషన్ నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందని తెలిపారు.
బిజెపి సుమారు 25 సీట్లలో ఇలాంటి చర్యలు చేపట్టి అధికారంలోకి వచ్చిందని ఆ 25 సీట్లలో బిజెపి అధితక్కువ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వచ్చిందని తెలిపారు.
భారత ఎన్నికల సంఘం ఓటర్ లిస్టును డిజిటల్ రూపంలో ఇవ్వకుండా ప్రింట్లలో ఇచ్చి ఈ విషయాన్ని లోతైన పద్ధతుల్లో విశ్లేషించకుండా అడ్డుకుంటుందని బిజెపి పార్టీతో కుమ్మక్కై బిజెపిని అధికారంలో తేవడానికి ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందని రాహుల్ గాంధీ గారి నిర్దిష్టమైన ఆరోపణ ఈ ఆరోపణను ఖండించి నిరాధారమైన ఆరోపణ అని నిరూపించాల్సిన ఎలక్షన్ కమిషన్ రాహుల్ గాంధీ గారికి నోటీసులు ఇస్తే కాంగ్రెస్ తరపున పెద్ద ఉద్యమాలు చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు,రాజ పుల్లారెడ్డి,తౌరియా నాయక్,గోపాల్,
సర్వర్,అయూబ్,ఆనంద్,నాగవర్ధన్,వెంకటేష్,భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





## బీసీల రిజర్వేషన్స్‌పై బిజెపికి చిత్త శుద్ధి లేదు : మంత్రి శ్రీధర్

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : బీసీల రిజర్వేషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న మేరకు శాసనసభలో చట్టాన్ని ప్రవేశపెట్టి ఆర్డినేషన్ తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కరీంనగర్‌లో సుడా కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ ఆమోదించాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని పేర్కొన్నారు.బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే ఆర్డినెన్స్ ఆమోదింప చేయాలని పేర్కొన్నారు. మేడిగడ్డ విషయంలో డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన సూచనలు మాత్రమే ప్రభుత్వం పాటించి ముందుకు సాగుతుందన్నారు. పదేళ్ల నుంచి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఏం సాధించిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు



సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల నిఘా నీడలో ఎమ్మెల్యే విజయరమణారావు పర్యటన

### - భయంతో సమస్యలు చెప్పుకోకుండా నిరుత్సాహంలో మిన్నకున్న ప్రజలు



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బొంపల్లి , మేరపల్లి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం జరిగిన ఎమ్మెల్యే విజయరమణారావు పర్యటన అంతా పోలీసుల నిఘా, అడుగడుగునా పోలీసుల బందోబస్తు మధ్య జరిగింది. మండలంలోని అప్పన్నపేట, బొంపల్లి , మేరపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే పర్యటనలో ఎటు చూసినా పోలీసుల రక్షణ ఉండడంతో వారందరిని చూసిన ప్రజలు ఏవైనా సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారు సైతం ఎక్కడ గొడవ చేసిన కేసులు పెడతారో, కొడతారో అనే భయంతో ఎమ్మెల్యేను వారి బాధలు చెప్పుకుందామని వచ్చిన వారు సైతం చేసేదేమిలేక వెనుదిరిగి వెళ్లి పోయారు.
ఇక ఎవరైనా ధైర్యం చేసి ఏమైనా మంచిదే ఎమ్మెల్యేకు చెప్పుకుందామని వెళ్లిన వారిని సైతం పోలీసులు అట్టి దరఖాస్తులను తీసుకుని ఎమ్మెల్యేకు ఇచ్చేలా అక్కడే ఉండడంతో నిరుత్సాహంతో వెనుదిరిగి వెళ్లగా కొంతమందిని స్థానిక నాయకులే తర్వాత మాట్లాడుదామంటూ నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించడం అందరిని ఆలోచనలో పడేసింది. మా ఊరికి వచ్చినప్పుడు కాకుంటే ఇంకా ఎప్పుడు మా సమస్యలు ఎమ్మెల్యేకు చెప్పుకునేదంటూ ఎవరికి వారే తిట్టుకుంటూ అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోయి కూర్చున్నారు. ఏదేమైనా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడు వెళ్ల బోసుకుని సమస్యలు చెప్పుకునే వెసలుబాటును కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎక్కడ చూసినా ఎదురు చూపులే.. యూరియా కోసం పడిగాపులే..!

### - ఉదయం నుంచే బారులుతీరిన రైతులు

### - సొసైటీ గోదాంల వద్ద అన్నదాతల వెతలు

సత్యమేవ జయతే - ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట : ఏ సొసైటీ గోదాం వద్ద చూసినా రైతులు ఉదయం నుంచే యూరియా బస్తాల కోసం ఎదురు చూస్తూ కనిపిస్తున్నారు. మండల కేంద్రంలోని కేశవపెరుమాళ్ల స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఐకేపీ గోదాం, తిమ్మాపూర్ సొసైటీ పరిదిలోని గోదాంకు సోమవారం కేవలం 300 బ్యాగులే వచ్చాయని తెలియడంతో గుండారం, తిమ్మాపూర్, వీర్నపల్లి మండలం మద్దిమల్ల రైతులు పెద్ద మొత్తంలో గోదాం వద్దకు చేరుకున్నారు.
అల్మాస్పూర్ సొసైటీ పరిదిలోని దుమాల గోదాంకు 440 యూరియా



బ్యాగులు వచ్చాయని తెలియడంతో అల్మాస్పూర్, దుమాల, అక్కపల్లి రైతులు ఉదయం నుంచే పడిగాపులు కాస్తూ గోదాం వద్ద కూర్చున్న పరిస్థితులు కనిపించాయి. ఎల్లారెడ్డిపేట సొసైటీ పరిధిలోని వెంకటాపూర్ గోదాంకు 3వందల బ్యాగులు వచ్చాయని తిరిగి మల్లీ ఎప్పుడు వస్తాయో అని ఆందోళనతో వెంకటాపూర్ రైతులు పెద్దమొత్తంలో చేరుకోవడంతో అక్కడ ఏదైనా గొడవ జరిగే అవకాశముంటుందనే ముందస్తు సమచారంతో పోలీసుల పహారా మధ్య యూరియా బస్తాలు పంచారు.
ఎకరానికి ఒక బ్యాగు చొప్పున పంచినా రైతులందరికీ సరిపడా యూరియా రాలేదని అందువల్లే గోదాముల వద్ద రైతులు నిరీక్షిస్తూ కనిపిస్తున్నారని రైతులు తెలిపారు. గ్రోమోర్ కేంద్రాల్లో సైతం ఎరువులు లేక పోవడం బాధాకరమని రైతులు ఆవేదనగా తెలిపారు.

# ఆర్‌పీల వేతనాలివ్వరూ.. ఆరు నెలలుగా పెండింగ్ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజావాణిలో ఫిర్యాదు



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రలోకి జారే వరకు తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం, తమకు మాత్రం గౌరవ వేతనం సక్రమంగా అందజేయటం లేదని, నెలల తరబడి తమకు వేతనాలు రాక కుటుంబాలు పస్తులుండే స్థితికి చేరుతున్నాయని, జిల్లా అధికారులే తమను ఆదుకోవాలంటూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో రిసోర్స్ పర్సన్స్ గా విధులు నిర్వహిస్తున్న పలువురు మహిళలు ప్రజావాణిలో అధికారులను వేడుకున్నారు. తామెంతో కష్టపడుతున్నా తమకు అందించేది కేవలం రూ.8వేల గౌరవ వేతనమే అయినా, అది కూడా ఆరు నెలలుగా అందకపోవటంతో తమ బతుకు చిత్రం మారుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇచ్చే నామమాత్రపు వేతనానికి 24 గంటల పాటు వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, కుటుంబ పోషణ కోసం అధికారుల వేధింపులను తట్టుకుని పనిచేస్తున్నా తమను కనీసం మనిషిగానైనా గుర్తించటం లేదంటూ వాపోయారు. అనంతరం ఆడిటోరియం ఎదురుగా రిసోర్స్ పర్సన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం సునీత మాట్లాడుతూ, గత మార్చి నుంచి ఇప్పటివరకు నెలసరి గౌరవవేతనం విడుదల చేయలేదని ఆరోపించారు. కులగణన సర్వే డబ్బులు కూడా ఇప్పటివరకు జమచేయలేదని విమర్శించారు.

విధుల నిర్వహణలో నిత్యం అధికారుల వేధింపులుతప్పడం లేదని వాపోయారు. జీవోనెం. 184 ప్రకారం విఎల్ఆర్ స్త్రీనిధి, లోకల్ బాడీ నిధుల నుంచి ఆర్పిలకు గౌరవవేతనం అందజేయాలనే నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. వివోఎల మాదిరి ప్రత్యేక నిధులు కేటాయించి, చర్చ్ ద్వారా గౌరవ వేతనాలు పంపిణీ చేయాలన్నారు. వివోలకు వర్తింపజేసిన విధంగా పిఆర్పి ఆర్పిలకు కూడా అమలు చేయాలని, కనీస గౌరవ వేతనం రూ.28 వేలకు పెంచాలని, రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ను కలిసిన వారిలో జిల్లా నగరంలోని పలు డివిజన్లలో విధులు నిర్వహిస్తున్న ఆర్పిలు ఉన్నారు.

– దివ్యాంగ ఉద్యోగుల పట్ల అధికారుల నిర్లక్ష్యం: వెన్నం శ్రీనివాస్, దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

జిల్లాలోని దివ్యాంగ ఉద్యోగుల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రతి ఏడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వోద్యోగులకు అందించే ప్రశంసాపత్రాలు దివ్యాంగ ఉద్యోగులకు కూడా అందజేయాలని, నేను కలెక్టరుకు వినతిపత్రం అందజేశాను. దీనిని స్పందించిన కలక్టర్ ఈసారి అందజేసే ప్రశంసాపత్రాల పంపిణి జాబితాలో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాలంటూ ఆదేశాలు రాజీ చేసింది. మంగళవారం నాటికే ధరఖాస్తుల గడువు ముగుస్తుండగా, తమ కోసం విడుదల చేసిన సర్కులర్లో మాత్రం ధరఖాస్తులు చేసుకునే చివరి తేదీని మర్చిపోవటం దారణం. తమకు ప్రశంసాపత్రాలు వస్తాయనే సంతోషంలో ఉండాలో.. లేక చివరితేదీ ఎప్పుడో తెలియక తికమక పడాలో అధికారులే చెప్పాలి.

– భూ హద్దులు నిర్ణయించాలి : గుర్రం శంకరయ్య, వెంకటాయపల్లి మాగ్రామంలోని సర్వేనెం. 138లో తనకుండబడిన 8గుంటల భూమిని సర్వే చేయాలంటూ, ఆరు మాసాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా, వాళ్ళు మాత్రం పట్టించుకోవటం లేదు. ఇదేమిటని అడిగితే సీరియల్ నెంబర్ ప్రకారం చేస్తామంటూ సర్వేయర్ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు. తహసీల్దార్కు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. దీంతో, కలెక్టరు నా గోడు చెప్పుకుని తొందరగా పరిష్కరించాలని కోరేందుకు ప్రజావాణికి వచ్చాను.

– ప్రజావాణిలో 231 ఫిర్యాదుల స్వీకరణ

కలెక్టరేట్ అడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి వచ్చిన 231 మంది అర్జీదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశఋూరు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాడే, డిఆర్వో వెంకటేశ్వర్లు వారి వద్ద నుంచి అర్జీలు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలంటూ ఆయా విభాగాల అధికారులకు వాటిని బదలాయించారు.

ఆర్‌పీల వేతనాలివ్వరూ.. ఆరు నెలలుగా పెండింగ్ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజావాణిలో ఫిర్యాదు

## గురుకులం విద్యార్థులకు దొడ్డు బియ్యంతో భోజనం ఏంటి..?.. మంత్రి అడ్లూరి

### - సన్న బియ్యం ఎందుకు సరఫరా చేయలేదు..? అధికారులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపాటు



సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : 'గురుకుల విద్యార్థులకు సన్నబియ్యంతో ఉండిన భోజనం వడ్డించాలని ఉత్తర్వులు విడుదల చేస్తే, ఇక్కడేంటి దొడ్డు బియ్యంతో భోజనం వడ్డిస్తున్నారు. సన్న బియ్యం ఏమయ్యాయి? మీకెందుకు సరఫరా చేయటం లేదు. బియ్యం సరఫరా చేస్తున్న అధికారులు ఎవరు? ఇక్కడ ఉన్నారా? ప్రభుత్వ ఉత్తర్వులే పట్టించుకోవట్లేదా' అంటూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులపై మండిపడ్డారు.

జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం కొత్తపల్లి మండలంలోని చింతకుంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులతో పాటు విద్యార్థులకు పాండాలు బోధిస్తున్న తీరును గమనించారు. మెస్, వంటగది, కూరగాయలు, నిత్యావసరాలు భద్రపరచు గదితో విద్యార్థుల కోసం వండిన వంటలు పరిశీలించారు. దొడ్డు బియ్యంతో వండిన భోజనం విద్యార్థులకు వడ్డిస్తుండటానికి గమనించి అవాక్కయ్యారు.

సన్న బియ్యం భోజనం అందించాల్సి ఉండంగా ఇదేంటి ఇలాంటి భోజనం వడ్డిస్తున్నారు అంటూ సంబంధిత అధికారులను ప్రశ్నించగా, సరఫరా అవుతున్నాయంటూ అధికారులు సమాధానం ఇచ్చారు. వెంటనే బియ్యం భద్రపరిచిన గదిలోకి వెళ్లి తనిఖీ చేయగా అన్ని బస్తాల్లో దొడ్డు బియ్యం దర్శనమిచ్చాయి. దీంతో ఈ పంపించాలని వీటి స్థానంలో సన్న బియ్యం పంపించాలంటూ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్స్ స్థలం కబ్జాపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# వీణవంకలో యూరియా కోసం ధర్నా, ఆందోళన..

### - నర్సింగాపూర్లో రోడ్డెక్కిన రైతులు

### - పోలీసు పహారా మధ్య యూరియా పంపిణీ



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : వీణవంక మండలంలో యూరియా కష్టాలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రైతును రోడ్డుపైకి తీసుకొచ్చింది. గత 15 రోజులుగా ఓపికగా ఎదురు చూసిన రైతన్నలు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎక్కి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. టోకెన్ల పేరిట ఇచ్చినవారికే ఇస్తూ రోజుల తరబడి తిప్పుకుంటున్నారని రైతుల ఆవేదన ఒకవైపు, మరోవైపు రెండో లైసెన్స్ కోసం ఏడీఏ కార్యాలయం వద్ద సొసైటీ అధికారుల ఎదురు చూపులు. సహనాన్ని కోల్పోయి రైతులపైకి నోరుజారిన పోలీసులు. ఇద్దరి మధ్య వాగ్వివాదం నర్సింగాపూర్ సొసైటీ వద్దకు గుంపుగా చేరిన 600 మంది రైతులు, చివరికి పోలీసు పహారా మధ్య 235 మంది రైతులకు 470 యూరియా బస్తాలు సొసైటీ సిబ్బంది పంపిణీ చేశారు.

మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయితీలు ఉండగా 14 వేల మంది రైతులుండగా, 29 వేల ఎకరాలు సాగవుతున్నది. రైతులు వరినాట్లు వేసి కొందరు, పత్తి, మొక్కజొన్నకు కొందరికి యూరియా అవసరం ఉండగా ఏ ఒక్క ఫెర్టిలైజర్లో, ఆగ్రోస్‌లో యూరియా లేకపోవడంతో మండలంలోని రైతులందరూ నర్సింగాపూర్లోని సొసైటీ గోదాం వద్దకు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సోమవారం గోదాంకు 470 యూరియా బస్తాలు రాగా సుమారు 600 మంది రైతులు అక్కడికి వచ్చారు. ఈ నెల 9న లిస్టు రాసిన రైతులకు మాత్రమే యూరియా ఇస్తామని, కొత్తగా కావాల్సిన వారు వీణవంకలోని సొసైటీ వద్దకు వెళ్లాలని చెప్పగా యూరియా కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని రైతులు రోడెక్కి ఆందోళన చేపట్టారు. జమ్మికుంట –కరీంనగర్ ప్రధాన రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సర్దిచెప్పగా ధర్నా విరమించారు. దీంతో పోలీసు పహారా మధ్య సొసైటీ సిబ్బంది యూరియాను పంపిణీ చేశారు. మిగిలిన రైతులకు తరువాత వచ్చే లోడ్ యూరియా ఇస్తామని వారి పేర్లు నమోదు చేసుకున్నారు.

## ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారుల డుమ్మా.. అసహనం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

### - అటెండెన్స్ తీసుకోవాలని ఆదేశం



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టీ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా స్థాయి అధికారులు డుమ్మా కొట్టడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రజావాణిలో 83 ఫిర్యాదులు అందగా సంబంధిత శాఖ అధికారులను ఫిర్యాదులు పరిశీలించి త్వరితగతన సమస్యను తీర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి పలువురు జిల్లా అధికారులు రాకపోవడం గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేస్తూ ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను అధికారులు గుర్తించాలని ఎంతో ప్రాముఖ్యత ఉన్న కార్యక్రమానికి కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రతీ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా అధికారులు కచ్చితంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని, ఎవరికైనా అత్యవసర పరిస్థితులు ఉంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు.

అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో జిల్లా అధికారుల హాజరును పరిశీలించేందుకు అటెండెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీవో సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీడీ రాజేందర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల వద్ద దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులో పేర్కొన్న సమస్యను అర్జీదారులను అడిగి తెలుసుకోని, సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నపం.

1. ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.
2. నడవడానికి 2 సంవత్సరాలు.
3. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,
4. ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,
5. ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,
6. పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.

కానీ...

ఓవర్ టేక చేసే సమయంలో.. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.

తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి..

కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.

ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో..

దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ..హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.

మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి..

జాగ్రత్తగా వెళ్ళండి..

## డీపీవో చీకోటి మదన్ మోహన్ పై చర్యలు తీసుకోవాలని.. జగిత్యాల కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బుగ్గారం వాసులు



సత్యమేవ జయతే – జగిత్యాల

జగిత్యాల : చట్టాలను ఉల్లంఘిస్తూ, లోకాయుక్త న్యాయస్థానం తీర్పును, కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాల ఉత్తర్వులను కూడా భే ఖాతర్ చేస్తూ విధులను, బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుగ్గారం వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గత ఎనిమిది నెలల నుండి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, వీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, వీడీసీ కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న ఆరోపించారు.

లోకాయుక్తతో పాటు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆర్డర్లను కూడా తుంగలో తొక్కారని వారు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేసిన అనేక ఉత్తర్వులు, సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, అప్పీల్లను ఇతర ఫిర్యాదులను సైతం బుట్ట దాఖలు చేసి పట్టించుకోవడం లేదన్నారు. బుగ్గారం జీపీలో భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ దోషులతో కుమ్మక్కై వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ దోషుల ద్వారా అవినీతికి పాల్పడి తన విధులను, అత్యంత విలువైన బాధ్యతలను విస్మరిస్తున్నారని పలు అనుమానాలను వ్యక్తం చేశారు. అవినీతి– అక్రమాలతో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీపీవోపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని వారు కలెక్టర్ ను కోరారు.

సత్యమేవ జయతే



### సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ : డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**- సింగరేణి ఉద్యోగి ఇంట్లో చోరీ చేసిన దొంగల పట్టివేత**

**- చోరీ సొత్తు రికవరీ**



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, సోదా చేయగా బంగారు వస్తువులు, నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ కు చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ.2,78,000 నగదును రికవరీ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

### మంత్రి కొండ సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్తత.. మంత్రి ఇంటిని ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : హనుమకొండ రాంనగరలోని మంత్రి కొండ సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితలు నెలకొన్నాయి. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించారు. ఇంటిలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేశారు. నెలకు వేతనం ఇస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించడం చాలా బాధకరం అన్నారు.

ఓట్లకోసం మధ్యాహ్న భోజన కార్మికులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందిన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళగా మంత్రి సాటి మహిళల సమస్యలను అర్ధం చేసుకొంటుందని, మా సమస్యను మంత్రికి వివరిద్దామని ఇంటివద్దకు వెళ్తే.. పోలీసులను పెట్టి అరెస్టు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. ఎలాంటి జీతాలు లేకున్న విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా అప్పులు తెచ్చి వండిపెట్టామని, ఇప్పుడు మాకు జీవనాధారం లేకుండా పొట్టను కొట్టారాని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖిరి నశించాలని, సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించిన మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఆందోళన చేస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### జీపీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా




సత్యమేవ జయతే : హనుమకొండ

హనుమకొండ : తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచి, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం హనుమకొండ ఆర్ట్ కళాశాల ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది కార్మికుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో తక్కువ వేతనం ఇస్తూ తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరినీ యధావిధిగా ఆన్‌లైన్‌లో పేర్లు ఎక్కించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, క్యాటగిరీల వారీగా కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. జిల్లాలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు బట్టలు ,చెప్పులు, సబ్బులు, నూనెలు, వర్షం కోట్లు ఇవ్వాలని, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చక్రపాణి హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి పల్లె రామన్న, జిల్లా నాయకులు ఈసంపల్లి ఐలయ్య, మాట్ల భాస్కర్, భోగం రమేష్, గాదె కుమారస్వామి, ఏసుబ్, పరిక రాజు, సాంబయ్య రాజయ్య, ఎం శ్రీనివాస్ మల్లేశం, గిన్నారపు సుశీల, గీత, సునీత, రమ, శోభ, పూల, రూప తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 'ప్రతిమ'లో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : వికాస తరంగణి, ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిచే నేటి నుంచి వచ్చే సంవత్సరం ఆగస్టు 14 వరకు ఆరెపల్లిలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు డాక్టర్ తిప్పని అవినాష్, శ్రీమాన్ దయాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.

ఈ క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, పరీక్షలు, వైద్యం అందించబడుతుందని, రొమ్ములో, శరీరంలో, కణతులు, నోటిలో, గొంతులో ఏ పుండు అయినా, దీర్ఘకాలిక అల్సర్, కడుపునొప్పి, కామెర్లు, దమ్ము, దీర్ఘకాలిక దగ్గు, మందులకు తగ్గని తలనొప్పి, నడుమునొప్పి, మూత్రము, మలములో రక్తం పడుట ఎర్రబట్ట, తెల్లబట్ట అధికముగా అవడం, చంకలో, మెడలో గడ్డలు, థైరాయిడ్ గడ్డలు, గొంతులో మార్పు, ఎక్కడైనా గడ్డలు తగులుట, తరచు అలసట, జ్వరం రావడం వంటి లక్షణాలతో బాధపడుచున్నవారు ఈ క్యాంపులో పాల్గొని క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ బచ్చ రాధాకృష్ణ, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎలగందుల రాజేందర్ , తిరుమల్‌రావు, మాలాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇతర విరాలకు 98495 70399, 97041 12989, 92468 96400, 9704469222 9345108108, 0870-6391 3333 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# గాజులరామారంలో హర్ ఘర్ తిరంగా యాత్ర





కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 11, (సత్యమేవ జయతే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం డివిజన్ పరిధిలో సోమవారం హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి హాజరై స్థానిక కార్పోరేటర్ రావుల.శేషగిరి తో కలిసి,డివిజన్ పరిధిలో హర్ ఘర్ తిరంగ యాత్రలో భాగంగా జాతీయ జెండాలను కాలనీ వాసులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్,బీజేవైఎం కో కన్వీనర్ శ్యామ్, బీజేవైఎం అధ్యక్షులు పులిరాజు, ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్, మహిళ మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్, మురళి, నరేష్ గౌడ్, వీరచారీ, శ్రీనివాస్, సుమన్, మోహన్, రాములు, బీజేపీ కార్యకర్తలు మరియు గాజులరామారం పలు కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు...

## బోదకాల వ్యాధి నిర్మూలించాడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలి....

**జాతీయ ఫైలేరియా నిర్మూలన అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్...**

సత్యమేవ జయతే - గుమ్మడిదలబోదకాలు వ్యాధి నిర్మూలించడానికి అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని ప్రతి కుటుంబ సభ్యుల వద్దకు వచ్చిన ఆశా వర్కర్లకు సహకరించి వ్యాధి నిర్మూలన లో భాగస్వాములు కావాలని జాతీయ ఫైలేరియా నిర్మూలన అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సూచించారు సోమవారం గ్రామాలలో తో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సహకరించాలని సూచించారు. గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల ఆశ వర్కర్లు ఇంటింటికి వచ్చి ఫైలేరియా నివారణ మాత్రలను మ్రింగిస్తారని తెలిపారు.



ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ... జాతీయ ఫైలేరియా నిర్మూలల్లో భాగంగా 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు పంపిణీ చేస్తారని రెండు సంవత్సరాల పైబడిన వారందరు ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ కన్సల్టెంట్ సైదులు హెచ్ఈవో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సభ, ఎంఎల్ హెచ్ పి భాగ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, సూపర్వైజర్ వనకుమారి, వీరేశం, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం ఏఎన్ఎమ్స్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ జయంతి ఉత్సవ కార్యక్రమంలోఎంబీసీ చైర్మన్ జేరుపాటి జైపాల్

**- తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు.....**

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ గారి జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ గారి ద్వారా బీపీ మండల్ చిత్రపటానికిఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతివారో త్సవాలు జరుపుకుంటున్న క్రమంలో ఈరోజు లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్

గారు బి పి మండల్ గారి చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు మరియు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతో పూలతో సత్కరించి గొప్పగా నివాళులర్పించారు బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళు లర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ గారి 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది



పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలం దరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాళ్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం మరియు అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలని పేర్కొన్నారు .బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సాహయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరి గారికి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది. బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తాను నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ గారు చెప్పడం జరిగింది ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉంది కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ వరకు అన్ని విధాల బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం అవుతుంది పార్లమెంట్ లోనూ అసెంబ్లీలోను సత్తా చాటాలనిగ్రామీణ ప్రాంతం నుండి కార్పొరేషన్ లోను కార్పొరేటర్లను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా బీసీలకు జరుగుతున్న అన్యాయం రాజకీయ సామాజిక ఆర్థిక ఫలాలు మనం పొందటానికి ఉద్యమం చేయక తప్ప దు బీసీలు ఏకమై ఎస్సీ ఎస్టీ మైనారిటీష్లను కలుపుకొని పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా బీసీలందరూ సంఘాలు కులాలు అందరూ కలిసి ఉద్యమానికి అందరూ సహకరించి బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బి కృష్ణముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘండి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ శ్రీరామ్ సైదులు శేర్లింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ మరియు మహిళలు అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ గారి చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రేమించి పెళ్లి చేసుకొని చిత్రహింసలకు గురిచేసిన భర్త...

**- పథకం ప్రకారం నా ఆస్తిని, బంగారాన్ని కాజేయడానికే నన్ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని బాధితురాలు వెంకటేశ్వరమ్మ ఎస్పీ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసింది.**

**- వివరాల్లోకి వెళితే**




సత్యమేవ జయతే - గుంటురు గుంటురు : ఆలూరు గ్రామానికి చెందిన పీర్ల పౌలురాజు ప్రేమ పేరుతో తనను పెళ్లి చేసుకొని ఎలాంటి ఆధారాలు లేకుండా గత 7 సంవత్సరాల నుండి తనతో దాంపత్య జీవితం కొనసాగిస్తున్నాడని తెలిపింది.. మా ఇద్దరికీ ఏడు సంవత్సరాలు పాప జన్మించిందని పాపకు కనీసం ఆధార్ కార్డు కానీ ఎటువంటి ఆధారాలు లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. తనను పెళ్లి చేసుకున్న విషయం తన ఆస్తి, బంగారం మరియు తన శారీరకం కోరికల కోసమే అని ఆలస్యంగా గ్రహించానని తెలిపింది.ఎన్నోసార్లు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మ్యారేజ్ సర్టిఫికెట్టు ఇద్దరి పేరుతో తీసుకోవాలని ఒత్తిడి చేస్తే తనపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేసేవాడని తెలిపింది. ఈ విషయాన్ని పెద్దలకు తెలియపరిస్తే వారిని కూడా చంపుతానని బెదిరించటంతో ఎవరు ముందుకు రావడంలేదని వాపోయారు. నాకు పొన్నూరు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని పౌలురాజు పదేపదే చెప్పి నీకు చేతనైంది చేసుకోమని అంటున్నాడని బాధితురాలు కన్నీరు మున్నీరయ్యారు. గతంలో పౌలు రాజు పై పోలీసులకు పిర్యాదు చేసినా కూడా పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే పౌలు రాజుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తనకు,తన తల్లికి ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని వేడుకుంది..

## వర్గీకరణను కొట్టివేసే వరకు పోరాటం ఆగదు....

**- డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు.**



సత్యమేవ జయతే - హైదరబాద్ హైదరాబాద్ : బీజేపీ చేతిలో తోలుబొమ్మ గా మారి తప్పుడు జనాభా లెక్కల చూపించి మాలల జనాభా తక్కువ చేసి రాజకీయ కుట్ర తో మాలలను తీవ్ర మోసం చేసి న అగ్రకులాల పార్టీలకు రాజకీయంగా న్యాయ వ్యవస్థ ద్వారా అశాస్త్రీయ వర్గీకరణ ను ఎదుర్కొంటామని. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. ఈ రోజు సికింద్రాబాద్ నియోజవర్గం, ఆదయ్య నగర్ లో 28 వ మాల మృతవీరుల దినోత్సవ సందర్భంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి వి రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం శ్రీకృష్ణ మాట్లాడుతూ హైద్రాబాద్ లో అత్యధిక జనాభా మాలలు ఉన్నారు అత్యధిక బస్తీలకు నాయకులుగా ఉన్నారు. ఇవేవీ లెక్కల్లో కీ తీసుకోకుండా గుడ్డిగా బీజేపీ కి ఓట్లు వేసిన మాదిగలకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ చేయడం అనేది రేవంత్ లో దాగిఉన్న ఆర్ ఎస్ ఎస్ నిజస్వరూపం. కనుక రాబోయే ఎన్నికల్లో మాలలు తెలంగాణ రాష్ట్రములో అన్ని చోట్ల అన్ని ఎన్నికల్లో పోటీ చేసి మాలల సత్తా చూపిస్తామని పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎల్ గిరిజా శంకర్ , ఎస్ ఆర్. భాస్కర్, వై. చంద్ర శేఖర్, వినయ్ కుమార్, విజయ్ కుమార్, టీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి'



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్‌లో చట్టం చేయాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేపట్టి 56% ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో ఆమోదింపజేసి చట్టం చేయడానికి బీజేపీ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు.
మైనార్టీలకు రిజర్వేషన్లు వర్తింపజేస్తున్నారని కుంటి సాకులు చెప్పడం సరికాదన్నారు. ముస్లింలలో దూదేకుల, ఫకీరు, రాయికొట్టే కాశవారు అనేక సంవత్సరాల నుండి బీసీలుగా ఉన్నట్లుత తెలిపారు. బీజేపీ ద్వంద వైఖరి మానుకుని ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి.సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, దండెంపల్లి సరోజ, అవుట రవీందర్, నాగరాజు, విష్ణుమూర్తి, లక్ష్మణ్, లక్ష్మీపతి, దూదిమెట్ల వెంకన్న, నరసింహ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రణాళికా లోపంతో రైతులకు సాగునీటి కష్టాలు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**- ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలి**

**- గుడిపల్లి, గుర్రంపోడ్ మండలాల్లో ఎండుతున్న పంటలు**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి**



సత్యమేవ జయతే - నల్గొండ
నల్గొండ : ప్రభుత్వ ప్రణాళికా లోపంతో నల్లగొండ జిల్లా రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. జిల్లాలో సాగునీటి సమస్యలు తీర్చాలని కోరుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా రైతులు సాగు నీటి సమస్యలతో నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిండినా, ఏఎమ్మార్పీ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు తగిన నీరు అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ (యూనిట్) క్యాపిటల్ ఓవర్‌హాలింగ్ మరమ్మతు పనులు రెండు నెలల క్రితం ప్రారంభమైనప్పటికీ, సకాలంలో పూర్తిచేయకపోవడం ఘోర వైఫల్యం అన్నారు. జూలైలోనే పూర్తి కావాల్సిన ఈ పనులు, ఆగస్టు నెల వచ్చినా ఇంకా కొనసాగుతూనే ఉన్నట్లు చెప్పారు. ఈ ఆలస్యం వల్ల ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారా 1,800 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల అవుతోందన్నారు. అందులో 525 క్యూసెక్కులు జంట నగరాలకు, 30 క్యూసెక్కులు మిషన్ భగీరథకు, 1,200 క్యూసెక్కులు ఉదయ సముద్రం నింపేందుకు వాడుతున్నారు. దీంతో ఆయకట్టుకు నీరు చేరడం లేదన్నారు.

**- నీటి నిల్వలో ప్రభుత్వం విఫలం**

ప్రధాన కాల్వ నీటి విడుదలను 1,200 క్యూసెక్కుల నుండి 950 క్యూసెక్కులకు తగ్గించడం జరిగిందన్నారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్‌కి చేరి, గుడిపల్లి, గుర్రంపోడ్ మండలాల్లో వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నట్లు చెప్పారు. ఇది మాత్రమే కాకుండా శ్రీశైలం ప్రాజెక్ట్ ద్వారా విడుదలైన నీటిని నిల్వ చేసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. సరైన ప్రణాళికతో నిల్వ చేసి ఉంటే నల్లగొండ జిల్లాకు ఈ స్థాయి కష్టాలు వచ్చేవి కావని తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్ట్‌కు 1,200 క్యూసెక్కుల నీటిని కేటాయిస్తూనే, అందులో కేవలం 1.2 క్యూసెక్కుల నీటిని తాగునీటి కోసం వినియోగించడం, మిగతా నీరును సరైన విధంగా పంపిణీ చేయకపోవడం బాధాకరం అన్నారు. కేవలం 0.5 క్యూసెక్కుల నీటితో బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం, అయిటిపాముల ప్రాజెక్ట్‌లను నింపడం అసాధ్యం అని సాంకేతికంగా తెలిసినా ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని తెలిపారు.

**- చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు**

గత సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడినప్పటికీ పాఠాలు నేర్చుకోకుండా, ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలు లేకుండా వ్యవహరించడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, అగౌరవాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. సాగర్‌లో నీరు సమృద్ధిగా ఉండి కూడా, రైతులు ధర్నాలకు దిగే పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. కాబట్టి, దీనిపై ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకుని ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలని, మోటార్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేసేలా చేసి, రోజుకు కనీసం 2,400 క్యూసెక్కుల నీటి విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లకు సమానంగా సాగునీరు చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని, శ్రీశైలం, ఉదయ సముద్రం నీటి వినియోగంపై సమగ్ర సమీక్ష చేసి, జిల్లాకు గరిష్ట లాభం చేకూరేలా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల రైతుల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతోందని, తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి తప్పదని హెచ్చరించారు.

## మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ధర్నా




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : కేంద్ర ప్రభుత్వం 2026లో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూరు మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో ఏ.ఎస్.ఓ. కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గ పునర్విభజనలో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 119 స్థానాలకు అదనంగా 34 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయని తెలుస్తోంది. యాదాద్రి జిల్లాలో అంత్యంత్ వెనుకబడిన మండలంగా మోత్కూరు ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న నియోజకవర్గ పునర్విభజనలో గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), మోటకొండూరు మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ 5మండలాల్లో 68 రెవెన్యూ గ్రామాలు, 90 గ్రామ పంచాయతీలతో పాటు 2011 జనాభా లెక్క ప్రకారం 1.73 (ఒక కోటి 73 లక్షలు) జనాభా ఉందన్నారు. ఈ 14 సంవత్సరాలు జనాభా లెక్క పరిశీలిస్తే మరో 50 వేలు పెరగవచ్చున్నారు. మోత్కూరు నియోజవర్గం ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు లింగంపల్లి రఘువర్ధ న్ రావు, ఎడ్ల నరేందర్, గొలుసుల శ్రీనివాస్, రేవల్లి రవిప్రసాద్, కోల మహేశ్, కొయ్యలకారి జహంగీర్, గొలుసుల కొండయ్య, కురిమేటి యాదయ్య, మహ్మద్ రఫీ, లక్ష్మి, ధనమ్మ, బీసు మధు, తొగిటి మనోహరాచారి, వెంకన్న పాల్గొన్నారు.

# పైసలు..పైరవీలతోనే.. రేషన్‌కార్డులు!

**- రేషన్‌కార్డుల దరఖాస్తుల పరిశీలనలో తీవ్ర జాప్యం..**

**- జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో పెండింగ్ దరఖాస్తులు..**

**- అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం శూన్యం**



సత్యమేవ జయతే - రంగారెడ్డి
రంగారెడ్డి : నగరశివార్లలో విస్తరించి ఉన్న రంగారెడ్డిజిల్లాలో రేషన్‌కార్డుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డబ్బులు, పైరవీలు ఉంటేనే దరఖాస్తులు ముందుకెళుతున్నాయని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని రంగారెడ్డిజిల్లాలో నివాసముంటున్న అనేకమంది పేదప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రేషన్‌కార్డులు తీసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులం అవుతామని భావించి ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు.
దరఖాస్తుల పరిశీలనతో పాటు రేషన్‌కార్డుల కోసం అర్హులను గుర్తించే ప్రక్రియలో ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది కీలకంగా మారారు. ఈ నేపథ్యంలోనే పైరవీలు%%.పైసలున్నవారికే అధికారులు రేషన్‌కార్డుల కోసం సిఫార్సు చేస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి. దీంతో హైదరాబాద్ శివార్లలోని సరూర్‌నగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, బాలాపూర్, రాజేంద్రనగర్, గండిపేట్, శంకర్‌పల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో రేషన్‌కార్డుల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి.
ఈ దరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డుల కోసం అర్హులుగా గుర్తించే ప్రక్రియలో డబ్బులు, లేదా పైరవీలు ఉన్నవారికే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. రేషన్‌కార్డుల కోసం శివారు మండలాల్లోని ప్రజలు ప్రతిరోజూ పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. కొత్త రేషన్‌కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరు సంబంధిత ఆర్ఐలు లేదా తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారుల వద్దకు వచ్చి సిఫార్సు చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే పైసలిచ్చిన వారికి లేదా పైరవీలు ఉన్నవారికే రికమండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**- కేవలం 26వేలు మాత్రమే మంజూరు**

కొత్త రేషన్‌కార్డుల కోసం రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా 2లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు సుమారు 26వేల మందికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. మరో 42వేలకు పైగా దరఖాస్తులు రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా దరఖాస్తులు అధికారులు గ్రామస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా శివారు ప్రాంతాల్లోని సరూర్‌నగర్‌లో 33వేల దరఖాస్తులు, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ తదితర మండలాల్లో పెద్ద ఎత్తున దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.



## టెన్త్ పరీక్షలపై వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం.. పాత పద్ధతిలోనే పరీక్షలు!

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేయాలన్న నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.
పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులను ఎత్తివేసి 100 మార్కులకు ప్రశ్నపత్రం రూపొందించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది నవంబర్‌లో జీవో జారీ చేసింది.అయితే ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఎన్‌సీఈఆర్‌టీ వర్క్‌షాపులో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# భరోసా కేంద్రాల్లో బాధితులకు నైపుణ్యాలు నేర్పించాలి..

**- సఖి సెంటర్స్ పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్**

సత్యమేవ జయతే - మెదక్

మెదక్ : సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, లైంగిక దాడికి గురైన బాధితులకు అండగా భరోసా సెంటర్స్ రక్షణ కల్పిస్తాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల భరోసా, సఖి సెంటర్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా భరోసా సెంటర్స్ సందర్శించి లీగల్, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను పరిశీలించి భరోసా సెంటర్ నిర్వాహణ తీరును ఆరా తీశారు. బాధితులకు నైపుణ్యాలు నేర్పించి సమాజంలో




ఉన్నతంగా జీవించేలా భరోసా సెంటర్స్ దోహదపడతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సఖి సెంటర్ ను సందర్శించి నిర్వహణ తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి సెంటర్ ద్వారా ఇప్పటివరకు 1391 కేసులు పెట్టామని 1131 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు.

సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు భరోసానిచ్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం నిర్వాహకులు రేణుక, లీగల్ కౌన్సిలర్ నిర్మల, ఐపీ అసిస్టెంట్ రమేష్, ఉమామహేశ్వరి సిబ్బంది భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..!

సెప్టెంబర్ నుండి రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ ప్రారంభం కానుంది. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి కూడా బియ్యం అందించబడుతుంది. జూన్‌లో మూడు నెలల బియ్యం పంపిణీ చేయబడినందున జూలై, ఆగస్టు నెలల్లో పంపిణీ లేదు. 96,060 కొత్త కార్డులు జోడించబడ్డాయి. %వచ్చే నెల అంటే సెప్టెంబర్ నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయనున్నారు. కొత్తగా రేషన్ కార్డులు వచ్చిన వారికి కూడా బియ్యం అందజేయనున్నారు. ఎన్ఎఫ్ఎస్ఏ కార్డులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తన కోటా మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరలో కోటా మంజూరు చేయనుంది. ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో పెట్టుకొని జూన్‌లో ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో జూలై, ఆగస్టు నెలల్లో బియ్యం ఇవ్వలేదు. మూడు నెలలు ముగియడంతో ఇక సెప్టెంబర్ నుంచి బియ్యం పంపిణీ చేయనున్నారు. అయితే ఈ సారి కొత్త రేషన్ కార్డులతోపాటు పాత రేషన్ కార్డుల్లో కొత్తగా మెంబర్లుగా యాడ్ అయిన వారికి కూడా బియ్యం పంపిణీ చేయనున్నారు.

ప్రతినెలా డైనమిక్ కీ రిజిస్ట్రర్(డీకేఆర్) జనరేట్ చేస్తారు. ఈ రిజిస్ట్రర్ జనరేట్ చేసే సమయానికి ఎన్ని కార్డులు ఉంటే అన్ని కార్డులకు బియ్యం కోటా అలాట్ చేస్తారు.



ఏప్రిల్ 25న డైనమిక్ కీ రిజిస్టర్ జనరేట్ చేసిన నాటికి పెరిగిన రేషన్ కార్డులకు, యాడ్ అయిన మెంబర్లకు మూడు నెలల బియ్యం పంపిణీ చేశారు. ఏప్రిల్ 2025 నాటికి ఉమ్మడి జిల్లాలో 10,17,023 కార్డులు ఉండగా, మేలో లబ్ధిదారులకు బియ్యం అందించారు.

మే 25 నాటికి 10,29,230 రేషన్ కార్డులకు చేరగా, జూన్‌లో వారందరికీ మూడు నెలల కోటా బియ్యం అందించారు. ఆ తర్వాత మే 25 నుంచి ఆగస్టు 9 వరకు కొత్తగా 96,060 కార్డులు మంజూరు చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డుల సంఖ్య 11,25,290కు చేరింది. ఈ రేషన్ కార్డుల్లో మొత్తంగా 34,05,671 మంది మెంబర్లుగా ఉన్నారు. వీరందరికీ 20,434 టన్నుల బియ్యం అందించనున్నారు.

## భారతదేశ నేలలో దాగి ఉన్న 'బంగారు నిధి'

## , ఏపీతో సహా దేశంలోని 5 పెద్ద బంగారు గనులు ఎక్కడ ఉన్నాయంటే..

భారతదేశ నేలలో దాగి ఉన్న 'బంగారు నిధి', ఏపీతో సహా దేశంలోని 5 పెద్ద బంగారు గనులు ఎక్కడ ఉన్నాయంటే.. భారతీయులకు బంగారానికి విడదీయరాని బంధం ఉంది. పసిడి స్టేటస్ సింబల్ మాత్రమే కాదు ఆర్థిక భరోసా ఇస్తుందని నమ్మకం. అయితే గత కొంత కాలంగా పసిడి ధరలకు రెక్కలు వచ్చి చుక్కలను తాకుతున్నాయి. దీనికి కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం. ఈ నేపథ్యంలో మన దేశంలో బంగారు నిక్షేపాలున్న ప్రదేశాలు ఏమిటి? ఎంత మొత్తం బంగారం నిల్వలు ఉన్నాయో తెలుసుకుందాం..

%కొన్ని రోజుల క్రితం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా సిహెూరా తహసీల్‌లోని మహాగవాన్ కియోలారి గ్రామానికి సమీపంలోని బేలా గ్రామ పంచాయతీలో పెద్ద మొత్తంలో బంగారు నిక్షేపం ఉన్నట్లు నిర్ధారించబడింది. చాలా సంవత్సరాల కృషి , సర్వే తర్వాత, భూగర్భ శాస్త్రవేత్తలు ఇక్కడ భూమి కింద అతి పెద్ద మొత్తంలో బంగారం వంటి విలువైన లోహాలు ఉండే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే ఖనిజ సంపద సమృద్ధిగా ఉందని.. అయితే ఇప్పుడు బంగారు గనుల ఆవిష్కరణ రాష్ట్ర ఆర్థిక స్థితిలో పెద్ద మార్పును తీసుకురాగలదని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ నిల్వ సుమారు 100 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉందని, మిలియన్ల టన్నుల బంగారం ఇందులో ఉండవచ్చని ప్రాథమిక సర్వేలు వెల్లడించాయి. ఈ ఆవిష్కరణ స్థానిక ప్రజలకు ఉపాధి, పురోగతికి కొత్త మార్గాలను తెరవడమే కాదు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది.

దీనితో పాటు భారతదేశంలో భూమిలో బంగరు నిక్షేపాలున్న అనేక ఇతర ప్రదేశాలు ఉన్నాయి. దేశంలోని 5 అతిపెద్ద బంగారు గనుల గురించి.. ఇప్పటివరకు అత్యధిక మొత్తంలో బంగారం ఎక్కడి నుంచి తవ్వబడింది అనే విషయం కూడా తెలుసుకుందాం..

భారతదేశంలో ఎంత బంగారు నిల్వలు ఉన్నాయి?

భారతీయ సంస్కృతి, సంప్రదాయం, పెట్టుబడిలో బంగారం ఒక ముఖ్యమైన భాగం. వివాహాల నుంచి పండుగల వరకు.. ఏ సందర్భంలోనైనా బంగారం ఎల్లప్పుడూ ప్రజలకు



ఇష్టమైనదే. 2025 మార్చి 31 వరకు ఉన్న డేటా ప్రకారం భారతదేశంలో మొత్తం అంచనా వేసిన బంగారు నిల్వలు దాదాపు 879.58 మెట్రిక్ టన్నులు. బంగారం పరంగా భారతదేశం ప్రపంచంలోని ప్రముఖ దేశాలలో ఒకటి అని ఇది స్పష్టం చేస్తుంది.

దేశంలోని ప్రధాన బంగారు గనులు ఎక్కడ ఉన్నాయంటే భారతదేశంలో అనేక బంగారు గనులు ఉన్నాయి. అవి చారిత్రాత్మకంగానే కాదు నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. దేశంలోని ఐదు పెద్ద, ప్రసిద్ధ బంగారు గనుల గురించి తెలుసుకుందాం.హుట్టి బంగారు గనులు, కర్ణాటక- ఇది భారతదేశంలోని పురాతన, అతిపెద్ద బంగారు గనిగా పరిగణించబడుతుంది. దీని చరిత్ర దాదాపు 2000 సంవత్సరాల నాటిది. ప్రతి సంవత్సరం ఇక్కడ నుంచి దాదాపు 1.8 టన్నుల బంగారం వెలికితీయబడుతుంది. ఈ గని ఇప్పటికీ పూర్తిగా చురుకుగా ఉంది. మన దేశంలో బంగారం ప్రధాన వనరుగా ప్రసిద్ధిగాంచింది.కోలార్ బంగారు క్షేత్రాలు (%ఖ+ఫీ%), కర్ణాటక- 1880లో బ్రిటిష్ పాలనలో ఇక్కడ బంగారు తవ్వకం ప్రారంభమైంది. 2001 నాటికి ఇక్కడ నుంచి దాదాపు 800 టన్నుల బంగారం వెలికితీయబడింది. ప్రస్తుతం ఇది మూసివేయబడింది. అయితే దీనిని తిరిగి ప్రారంభించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

సోనభద్ర, ఉత్తరప్రదేశ్: 2020 సంవత్సరంలో ఇక్కడ బంగారు నిల్వలు ఉన్నట్లు కనుగొన్నారు. ఇక్కడ భారీ మొత్తంలో బంగారం దాగి ఉండవచ్చని నమ్ముతారు. ఈ శోధన విజయవంతమైతే ఈ ప్రాంతం ఉత్తరప్రదేశ్‌కు బంగారు కేంద్రంగా మారవచ్చు.

రామగిరి బంగారు క్షేత్రం, ఆంధ్రప్రదేశ్- ఈ ప్రాంతం చారిత్రాత్మకంగా బంగారం ఆవిష్కరణకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ బంగారం ఉండే మంచి అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది భవిష్యత్తులో మైనింగ్ పనులకు ముఖ్యమైన ప్రాంతంగా నిలిచే అవకాశం ఉంది.చిగర్ గుంట, బిసనత్తమ్ , ఆంధ్రప్రదేశ్- చిత్తూరు జిల్లాలోని ఈ ప్రాంతంలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. పర్యావరణం అనుమతి లభిస్తే రానున్న కాలంలో ఇక్కడి నుంచి బంగారం ఉత్పత్తి చేయనున్నారు.

## ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఇకపై రైల్వే స్టేషన్‌లో ఉచిత హైస్పీడ్ ఇంటర్నెట్.. ఎలా

దేశంలోని రైల్వే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. డిజిటల్ ఇండియా పేరుతో రైల్వే స్టేషన్‌లలో ఇప్పటికే ఉచిత వై ఫైను అందిస్తున్న భారత ప్రభుత్వం.. ఇకపై దాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్‌లలో హైస్పీడ్ ఉచిత వైఫై సైకర్యాన్ని కల్పించనుంది.

ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఇకపై రైల్వే స్టేషన్‌లో ఉచిత హైస్పీడ్ ఇంటర్నెట్.. ఎలా పొందాలంటే!%దేశంలోని రైల్వే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. డిజిటల్ ఇండియా పేరుతో రైల్వే స్టేషన్‌లలో ఇప్పటికే ఉచిత వై ఫైను అందిస్తున్న భారత ప్రభుత్వం.. ఇకపై దాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్‌లలో హైస్పీడ్ ఉచిత వైఫై సైకర్యాన్ని కల్పించనుంది. రైల్వే సౌకర్యాలపై రాజ్యసభలో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. రైల్వే మంత్రి ప్రాకరం.. ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 6,115 రైల్వే స్టేషన్లలో అత్యంత వేగవంతమైన హైస్పీడ్ వై-ఫై ప్రయాణికులకు అందుబాటులో ఉండనుంది.

రైల్వే స్టేషన్‌లో ఉండే ఉచిత వై-ఫైను కనెక్ట్ చేసుకొని హై స్పీడ్ ఇంటర్‌నెట్‌ను ప్రయాణికులు పొందవచ్చు. ఈ వైఫైను వాడుకొని ప్రయాణికులు తమకు అవసరమైన అన్ని సినిమాలు, గేమ్స్, సాంగ్స్ వంటివి డౌన్‌లోడ్ చేసుకొవచ్చు. ఆన్‌లైన్‌లో వీక్షించవచ్చు. అంతేకాకుండా ఈ వైఫై ద్వారా మన ఆఫీస్ పనులు కూడా చేసుకోవచ్చు. అయితే చాలా మందికి ఈ వైఫైను ఎలా యూజ్ చేసుకోవాలో తెలియదు.

**సమయానికి రాని 108 అంబులెన్స్.. ప్రాణాలు కోల్పోయిన యువకుడు**

**- ఈ నిర్లక్ష్య దొరనికి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కారణమా దీనికి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..**




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సమయానికి 108 అంబులెన్స్ రాకపోవడంతో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల వెంకటేశం(32) పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్నేహితులు 108 అంబులెన్స్‌కు ఫోన్ కాల్ చేయగా, చాలాసేపటి వరకు కూడా అది రాకపోవడంతో.. బైక్‌పైనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు స్నేహితులు. 40 కిలోమీటర్లు బైక్‌పై ప్రయాణించి ఆస్పత్రికి చేరేలోగా వెంకటేశం ప్రాణాలు కోల్పోయాడు. సమయానికి 108 అంబులెన్స్ వస్తే వెంకటేశం ప్రాణాలతో బతికేవాడని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**టికెట్ ధర రూ. 90 ఉంటే రూ.140 వసూలు..**

**- పండుగ పేరుతో ఆర్టీసీ బాదుడు దారుణం : ప్రయాణికుడు సాగర్**




సత్యమేవ జయతే - సిద్దిపేట సిద్దిపేట : సాధారణంగా పండుగల సమయంలో తాత్కాలికంగా టీజీఎస్ఆర్టీసీ టికెట్ ధరలు పెంచడం చూస్తుంటాం. అయితే పండుగల పేరుతో ఆర్టీసీ ప్రయాణికుల వద్ద భారీగా అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటూ టిక్కెట్లు ఇస్తున్నారని ప్రయాణికులు వాపోయారు.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన సాగర్ సోమవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు టికెట్ తీసుకోగా రూ.140 రూపాయలు తీసుకుని కండక్టర్ టికెట్ ఇచ్చాడు. అయితే అంతకుముందు టికెట్ ధర రూ. 90 రూపాయలు ఉండగా.. పండుగ పేరుతో రూ.140 రూపాయలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని సాగర్ కండక్టర్‌ను ప్రశ్నించారు. పండుగ స్పెషల్ బస్సులు నడుపుతున్నా.. టికెట్ ధర అంతే ఉంటుందని కండక్టర్‌తో కొద్దిసేపు వాదించాడు. శనివారం పండుగ జరగగా సోమవారం కూడా ఆర్టీసీ బస్సులు అదనపు చార్జీలు వసూలు చేసి ప్రయాణికులను మరింత అసౌకర్యానికి గురి చేస్తున్నట్లు సాగర్ పేర్కొంటున్నాడు.

ఇప్పటికే ఆర్టీసీ మహిళలకు ఉచితంగా సౌకర్యం ఏర్పాటు చేయగా.. తమకు ఉన్న టికెట్ ధర కంటే అదనంగా స్పెషల్ బస్ పేరిట వసూలు చేయడం పట్ల సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా..? ప్రయాణికుల వద్ద అందిన కాడికి అదనపు బస్సుల పేరుతో వసూలు చేయడం దారుణమని. ఈ విషయంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు చొరవ చూపి స్పెషల్ బస్సుల పేరిట అదనంగా టికెట్ ధర వసూలు చేయడాన్ని అదుపు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇక సామాన్యులు ఆర్టీసీ ప్రయాణం చేయడానికి జంకుతున్నారు.

## రైతుకు భీమా రైతు బీమా పథకం

## - దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య



సత్యమేవ జయతే - సిద్దిపేట సిద్దిపేట : కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య రైతులకు సూచించారు. సోమవారం ఆయన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు ఇస్తున్న దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏడీఏ మల్లయ్య మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ ఆగస్టు 13వ తేదీలోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. 2025 జూన్ 5వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తులకు అర్హులని అన్నారు. రైతు వేదికలో 2025 సంవత్సరానికిగాను రైతు బీమా నమోదు వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇంతకుముందే రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకు ముందు సంవత్సరాల్లో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలచిన రైతులు ఆగస్టు 12వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు.దరఖాస్తు ఫారంతోపాటు రైతు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టదారు పాస్ బుక్ జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, ఏఓ జాదవ్ సాయి కిరణ్, ఏఇఓలు సంతోష్ కుమార్, రజినీకాంత్ పాల్గొన్నారు

# ప్రతి దరఖాస్తుదారునికి పరిష్కారం చూపాలి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు......

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.**

జూలూరుపాడు మండలం మాచినేని పేటలో నివాసముంటున్న మూడ్ లచ్చు మరియు అతని భార్య వికలాంగులైన తమకు జీవనాధారం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిగ్రీ పూర్తి చేసిన తనకు జీవన ఉపాధి కొరకు ఏదైనా ఉద్యోగం కల్పించాలి అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.

చుంచుపల్లి లో నివాసముంటున్న కాకాటి అనూష లైసెన్సు ల్యాండ్ సర్వేయర్ గా శిక్షణ పూర్తి చేసుకుని ఉన్నానని, చుంచుపల్లి మండలానికి చెందిన తనను అప్రెంటిటీ నిమిత్తం తాళ్లపల్లి మండలానికి కేటాయించారని, ఏడాది వయసున్న పాపతో ఆళ్లపల్లి వెళ్లి రావటానికి ఇబ్బందులకు గురి అవుతున్నానని కావున తనని చుంచుపల్లి మండలానికి దగ్గరగా కేటాయించాలని పరిశీలించి తగు చర్యలు నిమిత్తం భూమి కొలతల శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఒట్టు రామవరం గ్రామంలో నివాసముంటున్న కొంతమంది



ప్రజలు అంగన్వాడి స్కూల్ కాలనీ నందు మంచినీటి బోరు చెడిపోవడం మరియు మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాకపోవడం వలన కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీటి కోసం 1/2 కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొస్తున్నామని కావున తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించి త్రాగునీరుగా అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ ఈ ఈ కి ఎండార్స్ చేశారు. మణుగూరు భగత్ సింగ్ నగర్ లో నివాసం కొండేటి రమాదేవి రైల్వే భూ సేకరణలో భాగంగా తమ ఇల్లు కోల్పోయామని, నిరుపేదలైన తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, రైల్వే ప్యాకేజీలో తమకు ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మణుగూరు తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.పినపాక మండలం ఎల్చ్ రెడ్డిపల్లి కి గ్రామంలో నివాసముతున్న పాయం కృష్ణ వికలాంగుడు అయిన తనకు నడవడానికి మరియు వ్యాపారం చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నానని, తన కు మూడు చక్రాల వాహనం మంజూరు కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నానని, కావున తనకు వాహనం మంజూరు చెయ్యగలరు అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మహిళా శిశు మరియు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విద్యుత్ శాఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొర్రురు, పెద్దవంగర, దేవరుప్పుల మండలాల విద్యుత్ శాఖ %ణజు% లు, %ాణ% లు, ఇంజనీర్లు, %ాజు%లు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వానాకాలం ప్రారంభం కావడంతో గాలివానలు, వర్షాలు, పిడుగులు, చెట్లు విరిగిపడటం వంటి పరిస్థితులు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అవకాశముందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఎమ్మెల్యే అధికారులు, సిబ్బందికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు..గ్రామాల్లో చెట్లకు తగిలే తీగలు, వంగిన లేదా పాడైన స్తంభాలను వెంటనే సరిచేయాలి. పాడైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యూజ్‌లు, కనెక్షన్ లైన్లను ముందుగానే మరమ్మతు చేయాలి. వర్షాకాలంలో అత్యవసర మరమ్మతుల కోసం ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లను ఏర్పాటు చేసి, అవసరమైన పరికరాలు, స్పేర్ పార్ట్స్, టూల్



కిట్లు సిద్ధంగా ఉంచాలి. పంట సాగు కాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ఎవరిని సంప్రదించాలో, సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు స్పష్టంగా అందించాలి. అదనంగా, గాలివానలు, వర్షాలతో పడిపోవచ్చని అంచనా ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించే పనులు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ ప్రాంతాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణ స్పందన చూపాలని ఆదేశించారు..ఈ సమీక్షలో విద్యుత్ శాఖ సిబ్బంది ప్రస్తుత సన్నాహాలపై, సమస్యలపై వివరాలు అందించారు. ఎక్కడ పాడైన స్తంభాలు ఉన్నాయో, ఎక్కడ కొత్త లైన్లు వేసుకోవాల్సి ఉందో, ఎక్కడ పరికరాలు అవసరమో అన్న జాబితాను ఎమ్మెల్యేకు అందజేశారు..

# రైతులకు యూరియా బస్తాల తప్పని తిప్పలు

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

తొర్రూరు పట్టణంలో యూరియా డిఏపి రైతులకు అందించలేని ప్రభుత్వం నిరసనకు దిగిన రైతులు గ్రామాల నుండి తండోపతండాలుగా ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు కాపలా దొరకని యూరియా రైతులను గోసపెడుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఎలాంటి యూరియా కింద ఇబ్బందులు లేకుండా ఉండెను ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులకు తప్పని తిప్పలు పండించే పంటకు అంచనాల్లో వేయడంలో దిగజారిన ఉద్యోగస్తులు గత ప్రభుత్వాలు అంచనా మాదిరిగానే యూరియా సప్లై అయ్యేది కానీ ప్రభుత్వం ఏర్పడక ప్రభుత్వ ఉద్యోగులు కూడా అంచనాలు వేయలేని పరిస్థితిలో ఉన్నారా ప్రభుత్వం నుంచి తెప్పించలేక రైతులను ఇబ్బంది పెడుతూ




గోసపెడుతూ వారి ఉసురు పోసుకుంటున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు

# చల్ల సముద్రం గ్రామంలో నూతన యురియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు మండలం రెపల్లెవాడ గ్రామ పంచాయితి పరిధిలో రైతుల సౌకర్యార్థం సహకార సంఘం వారి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన యురియా విక్రయ కేంద్రం ను ప్రారంభించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య . ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ యూరియా కొరకు రైతుల రద్దీ దృష్ట్యా మండలంలో మూడవ కేంద్రాన్ని ప్రారంభించామని రైతులు తక్కువ మొత్తంలో యూరియా వాడి, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలనీ, రైతులందరికీ సరిపడే యూరియా అందుబాటులో ఉంది తప్పుడు ప్రచారం చేసే నేతలను నమ్మకండని అన్నారు.

వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,బండి ఆనంద్,కాకటి భార్గవ్,ఈసం లక్ష్మణ్,పూనెం శ్రీ రాములు,మోకాళ్ళ వెంకటమ్మ,బానోత్ శారద,కల్తి పద్మ,పాయం లలిత,బొల్లి రామారావు,ధనుంజయ్,ప్రసన్న కుమార్,నాగార్జన్,కునుసోత్ రాము పాల్గోన్నారు.



# రూ. 22 లక్షల గంజాయి పట్టివేత..

**ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలీస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం.**

**కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు..**




ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం కు పట్టుబ డ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధ%-%ర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేంద%-%ర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**






కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని, జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుంటుక మురళి, కాంగ్రెస్ నాయకుడు ఈదురు రాంచంద్రు తల్లి లచ్చి నర్సమ్మ, పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన సూర్య పత్రిక విలేకరి కందుల శ్రీశైలం రోడ్డుప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు, కుక్కల చిన్నమ్మ, అవుతాపురం గ్రామంలో మహిళ నాయకురాలు సమినా గారి భర్త, వేముల లక్ష్మయ్య, వేముల ఝాన్సి, ఇటీవల మృతి చెందగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రఘాడసానుభూతి తెలిపి ఆర్థిక సహాయం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట. బ్లాక్, మరియు పట్టణ అధ్యక్షులు, పార్టీ పట్టణ మరియు మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు..

## అమరులను యాది చేసుకుందాం

## హక్కులకై పోరాడుదాం

**కే జి కె ఎస్‌మండల అధ్యక్షుడు డొనికెన రామన్న**



ఈనెల 2 తేదీ నుండి 18 వ తారీకు వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక గీతన్నల చైతన్య యాత్రలో భాగంగా ఈరోజు నర్సింహులపేట మండల కేంద్రము పొట్టి శ్రీరాములు సెంటర్ లో అమరుల యాదిలో యాత్రలో భాగంగా %ఖ+ఖూ% గ్రామ అధ్యక్షులు గాడిపెల్లి రవి అధ్యక్షతన సర్ధార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా %ఖ+ఖూ% జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం కృషి మరువలేనిదని, హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ జోహార్లు తెలుపుతూ, ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టీ ఎఫ్ టీ, ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికే హక్కు, ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకు న్నట్టు వివరించారు,కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్, కోకో-కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. %ఖ+ఖూ% మండల అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూజిఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.4 వేలకు,ఎక్స్ గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని , నర్సింహులపేట మండలంలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ నెల 16వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రం కొరివి గేట్ సెంటర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి గౌడ కులస్తుల ఇంటికొకరి చొప్పున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ చేసి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘ నాయకులు, కార్మికులకు పాల్గొన్నారు

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది**

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో,డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన బాలేం వీరన్న గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,50,000 విలువైన ఎల్ఓసి ను ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా కర్తవ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటొక్కటిగా నెరవేర్చుకుంటోంది. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా మేము నిలబడతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ గారు,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ గారు,దీపంగి భిక్షం గారు,బాలేం వెంకటేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి**

**సమాచారం అందించండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్ నవభారత్, ఐ టి సి, బి టి పి ఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం





1పీహెచ్ సి పెబ్బేరు మున్సిపల్ పట్టణ పరిధిలోనీ కస్తూర్బా బాలికల విద్యాలయం లో జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండా జోల్ టాబ్లెట్లు మింగిస్తున్న జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ మేడమ్ గారు, వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ కచ్చితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించాలి, ఈ టాబ్లెట్ వలన కడుపులో నులిపురుగులు ఉంటే అవి నశించిపోతవి, ఆ నులి పురుగులు ఉండడము వలన పిల్లలకు రక్త హీనత మరియు నిరసముగా ఉండము ఉంటుంది. ప్రతి ఆరు నెలల కు ఒక సారి ఈ అల్బెండజోల టాబ్లెట్ తీసుకోవాలి, ఈ రోజు హాజరు కాని పిల్లలందరికీ ఈ నెల 18వ తేదీన తప్పకుండా వేయించాలని అక్కడున్న వైద్య సిబ్బంది కి చెప్పినారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ ప్రవళిక, పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, వ్యాక్సిన్ అధికారి పరశురామ్, ప్రిన్సిపాల్ పద్మ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం

**- డాక్టర్ మురళి నాయక్ శాసనసభ్యులు**



మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిదిగా సోమవారం దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో, జాతీయ నిర్మూలన కార్యక్రమం ద్వారా నిర్దిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు, ముందస్తు నిరోధక చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మాట్లాడుతూ,ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లో పిల్లలందరూ, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వబడతాయని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రలు చూర్ణం చేసి అందించాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకు మాత్రమే చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని, మూడు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలు ఆల్బెండజోళ్ళు మాత్రమే సరిగ్గా నమిలి పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని, ఆల్బెండజోల్ మాత్రమే ఇంటికి ఇవ్వరాదని పేర్కొన జరిగింది. ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం వల్ల, పోషకాహార లోపం అధిగమించవచ్చని, రక్తహీనత భారం తగ్గుతుందని, కడుపునొప్పి,వికారం, వాంతులు విరోచనాలు, తగ్గించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం,స్థానిక వైద్యాధికారి డాక్టర్ యమునా, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపల్ రమేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ కేఎల్ఎన్ స్వామి, గోపీచంద్, లో కియా, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## (ఇంచార్జి) కలెక్టర్ లెనిన్

## వత్సల్ టోప్పో



ప్రజావాణిలో వచ్చిన ప్రజా వినతుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, (ఇంచార్జి ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ )అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, ఆయన అన్నారు,ఈ సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన షబీరుద్దీన్ తను ఉన్నత విద్యను చదివి ఉన్నానని బయ్యారంలో మీ సేవా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండ కు చెందిన జి.పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటు తో మరణించారని తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు.జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్నానని గత 11 నెలలుగా జీతం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తీసివేసారని తనకు తన ఉద్యోగంతో పాటు జీతం ఇప్పించాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి ( 84 ) వచ్చాయి అట్టి ధరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు సత్వర చర్యలకై ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, ఎల్.డి.ఎం. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వీరన్న, మెప్మా అధికారి విజయ కలెక్టరేట్ పలు సెక్షన్ ల సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, రాఘవరెడ్డి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల గండుగులపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి నులిపురుగుల నివారణ మందులు విద్యార్థులకు, ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత ఎదుగుదల సమస్యలు వస్తాయని ఈ సమస్యలు నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు లేదా సిరప్ ఇవ్వబడుతుందని చెప్పారు. ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు సిరప్ రూపంలో ఐదు సంవత్సరాల పైబడిన వారికి మాత్రల రూపంలో ఇస్తారని వివరించారు. ఈ మాత్రలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకూడదన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, బూట్లు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగులు రాకుండా తమని తాము కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మీ, అంగన్వాడీ సిబ్బంది, మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ఆరోగ్యంపై నిర్లక్ష్యం







**చికిత్సకు వెళ్తే కొత్త రోగాల బహుమతి!**

**పేషెంట్లకే కాదు రోగాలకూ వసతి!**

**దవాఖానల్లో మురుగు రాజ్యం**

**నిద్రమత్తులో అధికారులు**

వరంగల్ నగరంలోని ప్రభుత్వ దవాఖానలు ఇప్పుడు ఆరోగ్య కేంద్రాలా కాదు%ౕ% రోగాల పెంపకశాలలా మారిపోయాయి.హాస్పిటల్ ఆవరణలు పిచ్చిమొక్కలతో అడవులా, మురుగుదొడ్లు భయంకర గుహల్లా, చుట్టూ చెత్తాచెదారంతో "అపరిశుభ్రత కోట"లా ఉన్నాయి.
లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న చెట్ల దవాఖానలో మందుల వాసన కంటే మురుగు దుర్వాసనే బలంగా తగులుతుంది.సీకేం హాస్పిటల్‌లో గర్భిణులు, పసిపిల్లల మధ్య పిచ్చిమొక్కల అరణ్యం%ౕ% మురుగుదొడ్లు విషపురుగుల గూళ్లుగా మారాయి. పాడైన స్ట్రెచర్లు, వీల్‌చెయిర్లు గుట్టలుగా పోసి%ౕ% అవే దోమలకు, బ్యాక్టీరియాలకు హాలీడే హోమ్‌లుగా ఉన్నాయి. ఉత్తర తెలంగాణ గర్వం ఎంజీఎం హాస్పిటల్ కూడా చెత్త, పిచ్చిమొక్కల మైదానంగా మారి%ౕ% రాత్రిళ్లదాకా దోమల సైన్యం పరిపాలిస్తోంది.ప్రజల ఆరోగ్యం కోసం కాపలాగా ఉండాల్సిన ఆస్పత్రులు%ౕ% రోగాల గూట్లుగా మారిపోవడంపై అధికారులు వెంటనే దృష్టి పెట్టాలి. లేకపోతే, చికిత్స కోసం వచ్చే ప్రజలు%ౕ% కొత్త రోగాలతో తిరిగి వెళ్ళాల్సి వస్తుంది.

సత్యమేవ జయతే



## రైళ్లకు తప్పని కోతుల తిప్పలు



. కారేపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో కోతుల తీరుతో రైలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది.. కోతుల గుంపు రైల్వే విద్యుత్తు లైనులకు తగలడంతో ఒక కోతి మృతి చెందగా... తెగిన విద్యుత్ తీగ కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం కాకతీయ రైలు గంటకు పైగా కోతల కారణంగా నిలిచిపోవాల్సిన రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పరిస్థితిని గమనించిన రైల్వే అధికారులు సిబ్బంది త్వరితగతిన చర్యలు చేపట్టడంతో రైళ్ల పునరుద్ధరణ జరిగింది. జనావాసాలు రహదారులు వాహన సంచారం పరిధిలోనే కోతుల బెడద ఉన్న నేపథ్యంలో తాజాగా ఆ జాబితాలో రైళ్లు కూడా చేరాయి. అధిక విద్యుత్ సరఫరాతో ఉండే రైల్వే లైన్లు కోతులకు ప్రాణ సంకటన గా మారింది. ప్రతి రైల్వే స్టేషన్ పరిధిలో గుంపులు గుంపులుగా ఉంటున్న కోతులు ఇప్పుడు విద్యుత్ తీగలతో వాటి ప్రాణాలకు ప్రమాదం, మరోవైపు ప్రయాణికులకు రైళ్ల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

## జబీహార్ లో అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగించడానికి వ్యతిరేకించండి

### -సిపిఎం నిరసన



బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికల జరగబోతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో బిజెపి ఓటమిపాలవుతుందని ముందే తెలిసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికల కమిషన్ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగిస్తున్నారని దీనిని వెంటనే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు.

పట్టణంలో మార్కెట్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో అక్రమంగా ఓటర్ల తొలగింపు నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పేరుతో స్వతంత్రంగా నడవాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై అక్రమంగా 60 లక్షల పైగా ఓట్లను తొలగించారని దీనిలో ఎక్కువ శాతం మంది ముస్లిం ఓటర్లు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామని అక్కసుతో బిజెపి ఈ చర్యలకు తెగబడిందని ఈ చర్యలను ప్రజతంత్రవాదులు, మేధావులు ఖండించాలని ఉన్న ఓటర్లను తొలగిస్తూ దొంగఓటర్ల ను సృష్టిస్తున్నారని ఈ చర్యలను నిలిపివేయాలని పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసిన ఓటర్లు ఇప్పుడు ఎందుకు పనికిరాకుండా పోతున్నారని ప్రశ్నించారు. తొలగించిన ఓటర్లను మొత్తం ఓటర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, నాగరాజు, మహమూడ్, రాము, లక్ష్మణ్,ఎన్. శ్రీను,వజ్జ సురేష్ లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిన మాజీ జడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు.




నెల్లికుదురు మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి దావఖాన నానక్ రామ్ గూడ, హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష, ఆపరేషన్లు మరియు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లికుదురు మండల మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు గారు. వారితో పాటు ప్రగతి సేవా సమితి కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనందర్, బ్రాహ్మణ కొత్తపల్లి సీనియర్ నాయకులు నలమాస రామచంద్రు, మునిగలవీడు ఇసంపెల్లి వెంకన్న గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు ఉపయోగించుకొవాలని హెచ్చు వెంకటేశ్వర్లు గారు పిలుపునిచ్చారు. అంతే కాకుండా ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని, ప్రగతి సేవా సమితి సిబ్బందిని వారు అభినందించారు.

## పుస్తెలతాడు దొంగలిస్తున్న అంతరాష్ట్ర దొంగలకు దేహశుద్ధి



5:తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన ప్రేమలీల పుస్తెలతాడు అపహరిస్తుండగా,గుర్తుతెలియని ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలను వెంబడించి పట్టుకున్న గ్రామస్తులు. సూర్యాపేట జిల్లా పోలిమల్ల వరకు దొంగలను వెంబడించి పట్టుకొని , దేహశుద్ధి చేసి తదనంతరం ,తొర్రూరు పోలీసులకు అప్పగించారు.

# బీహార్ లో అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగించడానికి వ్యతిరేకించండి

### -సిపిఎం నిరసన




.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికల జరగబోతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో బిజెపి ఓటమిపాలవుతుందని ముందే తెలిసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికల కమిషన్ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగిస్తున్నారని దీనిని వెంటనే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు. పట్టణంలో మార్కెట్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో అక్రమంగా ఓటర్ల తొలగింపు నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పేరుతో స్వతంత్రంగా నడవాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై అక్రమంగా 60 లక్షల పైగా ఓట్లను తొలగించారని దీనిలో ఎక్కువ శాతం మంది ముస్లిం ఓటర్లు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామని అక్కసుతో బిజెపి ఈ చర్యలకు తెగబడిందని ఈ చర్యలను ప్రజతంత్రవాదులు, మేధావులు ఖండించాలని ఉన్న ఓటర్లను తొలగిస్తూ దొంగఓటర్ల ను సృష్టిస్తున్నారని ఈ చర్యలను నిలిపివేయాలని పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసిన ఓటర్లు ఇప్పుడు ఎందుకు పనికిరాకుండా పోతున్నారని ప్రశ్నించారు. తొలగించిన ఓటర్లను మొత్తం ఓటర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, నాగరాజు, మహమూడ్, రాము, లక్ష్మణ్,ఎన్. శ్రీను,వజ్జ సురేష్ లు పాల్గొన్నారు.

# ఈనెల 13,14న ఖమ్మం లో జరిగే యాదవుల రేజంగ్ లా రజ కలశ యాత్రను జయప్రదం చేయండి.

### అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మల్లిబాబు యాదవ్, వెంకట నరసయ్య, సింహాద్రి యాదవ్ .




ఈనెల 13,14న ఖమ్మంజిల్లాలో అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న యాదవ రేజంగ్ లా రాజ్ కలశ యాత్రను రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా జిల్లా యాదవుల ను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్

సోమవారం నాడు ఖమ్మం స్థానిక కృష్ణ ఫంక్షన్ హాల్ లో యాదవ రేజింగ్ లా కలశ యాత్ర ను గురించి చర్చించడానికి యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ 1962 భారత్ చైనా యుద్ధంలో అమరవీరులైన అహిర్ ( యాదవ) రెజిమెంట్ కు సంబంధించిన 114 మంది యాదవ వీరుల ప్రాణ త్యాగాలను ఈ దేశం నిర్లక్ష్యం చేసి మరిచిపోయిందని, ఎంతో దేశభక్తితో చైనా ను మన భారతదేశంలోని భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకున్న యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. యాదవ వీరుల స్మృత్యర్థం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ను చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా మన ఖమ్మం జిల్లాకు ఈనెల13న చేరుకుంటుందని, 14వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్, మయూరి సెంటర్ నుండి మహబూబాబాద్ వరకు జిల్లాలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, బొల్లి కొమరయ్య, మొరిమేకల అమరయ్య, చెవుల ఖాదర్ బాబా, తుప్పాతి రవికుమార్, తెల్లబోయిన రమణ, వాకధాని కోటేశ్వరరావు తొడేటి లింగరాజు, మేదుదుల మల్లేష్, పొదిల భూపతి, పొదిల తిరుపతిరావు ప్రవీణ్ యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన...



.ఇల్లందు మండల పర్యటనలో భాగంగా బొజ్జాయిగూడెం,ఒడ్డుగూడెం,చల్ల సముద్రం,మర్రిగూడెం, మాణిక్యారం గ్రామాలలో ఆర్. డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరధ పథకం క్రింద 1కోటి 37 లక్షల రుపాయల వ్యయంతో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసి,ట్యాంకుల నిర్మాణానికి భూమి ధానంగా ఇచ్చిన స్థానికులను గ్రామ ప్రజలతో కలిసి సన్మానించిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య ,వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు .ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,బండి ఆనంద్,కాకటి భార్గవ్,ఈసం లక్ష్మణ్,మాడుగుల సాంబ మూర్తి,బోళ్ళ సూర్యం,చెన్నూరి శ్రీను,కుంజా వసంతరావు,పూనెం శ్రీ రాములు,అరెం కిరణ్,చీమల వెంకటేశ్వర్లు,మోకాళ్ళ వెంకటమ్మ,బానోత్ శారద,కల్తి పద్మ,పాయం లలిత,బొల్లి రామారావు,ధనుంజయ్,ప్రసన్న కుమార్,నాగార్జున్,సప్పిడి ప్రవిణ్,దండుగుల శీవ,పడిగ సంపత్,సూర్నపాక బాబు,సూర్నపాక వెంకటేష్,గుమ్మడి జగ్గారావు,బింగి క్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి.



:ఈనెల సెప్టెంబర్ 03 న వృద్ధులు వితంతువుల వికలాంగులు చేనేత వృద్ధులకు వితంతువు చేనేత గీత బీడీ ఒంటరి మహిళలకు పెన్షన్ 2000 రూపాయలు నుండి 4000 రూపాయల పెన్షన్ పెంచాలనిఈరోజు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో వి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు,మండల ఇంచార్జి చెడుపాక లక్ష్మణ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ రాష్ట్ర విహెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా లు హాజరై మాట్లాడుతూ ఈనెల 19న శ్రీ మందకృష్ణ మాదిగలి గారు డోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ బంగ్లా లో వృద్ధులు వితంతులు వికలాంగులు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకై తరలి రావాలని పిలుపునిచ్చారు,ఇనుగుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుండి సెప్టెంబర్ 03 న మహాగర్జన సభకు లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల కో ఇన్చార్జి చెడుపాక యాకన్న, సీనియర్ నాయకులు బూర రాఘవరాజు, నరిగె కుమార్,దికొండ శ్రీలత,ముత్యాల సుజాత,మద్దెల రాములు,గౌరారపు సంతోష, జక్కుల శ్రీను, గాడిపెల్లి శ్రీను, కొయ్యడి సత్తయ్య,కొమ్ము ఆదిత్య,బూర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## బదిలీపై వెళ్తున్న ఎస్సై కి ఆత్మీయ వీడ్కోలు




కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో కుశ కుమార్ ఎస్సై గా విధులు నిర్వాహించి బదిలీపై మహబూబాబాద్ కు వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్తగూడ, గంగారం ఎస్సైలు రాజ్ కుమార్, రవికుమార్ లు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎస్సై రాజ్ కుమార్, రవి కుమార్ లు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే చాలా కీలకమైనదన్నారు. కుష కుమార్ ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం కొత్తగూడ స్టేషన్ కి గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై లు, హెడ్ కానిస్టేబుల్లు భోజ్య నాయక్, గణపతి, కానిస్టేబుల్ లు ప్రశాంత్, భారత్, కిషోర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహఆవిష్కరణలో వేలాదిమంది పాల్గోనాలి



2025:దంతాలపల్లి మండల కేంద్రంలోగౌడ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ మాట్లాడుతూ,ఆగష్టు16 వ తేదిన మానుకోట నడిబోడ్డున కురవి రోడ్డు గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు పోన్నం.ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, జిల్లాలోని గౌడ కులస్తులు, ఇంటింటికీ ఒక్కరూ చోప్పున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగాదంతాలపల్లి మండలం గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక, గౌడ యువజన సంఘ నాయకులు సంపెట.సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ,జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ హాజరై మండల కమిటీని ప్రకటించారు.దంతాలపల్లి మండల కమిటీ అధ్యక్షులు -బుర్ర ముత్తు,ప్రధాన కార్యదర్శి-దొరపెల్లి.యాకన్న,ఉపాధ్యక్షులు:1శేషగాని సందీప్ 2.మల్లం ప్రవీణ్
కోశాధికారి- గుర్రం యాకన్నమండల కార్యవర్గ సభ్యులు 1.పేరుమాండ్ల కృష్ణ 2.గుండగాని సుధాకర్ 3.దేశగాని అశోక్4.కొత్త నరేష్.5.పొన్నం సోమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు